


# విభారె

## తెలుగు దినపత్రిక

## VIBHARE TELUGU DAILY




PUBLISHED FROM KURNOOL ఎడిటర్: ఆవుల విజయ భాస్కర రెడ్డి శుక్రవారం 24-11-2023 సంపుటి : 06 సంచిక : 77 పేజీలు : 8 వెల : రూ 3-00

# కల్యాణమస్తు, షాదీతోఫా నిధుల విడుదల

**అర్హులైన 10,511 జంటలకు రూ.81.64 కోట్ల ఆర్థిక సాయం**
**పేదలను ఆదుకునేలా కార్యక్రమం అమలు**
**ఇదో మంచి కార్యక్రమమని సిఎం జగన్ వెల్లడి**



కళ్యాణమస్తు, వైఎస్సార్ షాదీ తోఫా విడుదల చేశారు. జూలై- సెప్టెంబర్, 2023 త్రైమాసికంలో వివాహం చేసుకున్న అర్హులైన 10,511 జంటలకు వైఎస్సార్ కళ్యాణమస్తు, వైఎస్సార్ షాదీ తోఫా క్రింద రూ.81.64 కోట్ల ఆర్థిక సాయాన్ని ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం నుంచి బటన్ నొక్కి సీఎం వైయస్.జగన్.బీసీ తల్లుల ఖాతాల్లో జమ చేసారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ.. దేవుడి దయతో మరోమంచి కార్యక్రమాన్ని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా చేయగలు గుతున్నాం. పేదతల్లిదండ్రులు తమ పిల్లలను గొప్పగా చదవించి, వారికి గౌరవప్రదంగా పెళ్లిళ్లు చేసి, వారి వివాహ జీవితాలను మొదలు పెట్టించేందుకు సహాయంగా ఉండే మంచి కార్యక్రమం ఇవాళ జరుగు తుంది. చేయిపట్టుకుని నడిపిస్తు_న్నాం. పేద వర్గాలైన ఎస్సీలు, ఎస్టీలు, బీసీలు, మైనార్టీలు, దివ్యాం గులు, భవన నిర్మాణ కార్మికులు అందరినీ ప్రతి సందర్భంలో నా ఎస్సీ, నా బీసీ, నా ఎస్టీ అంటూ వారి మీద ఓనర్ షిప్ తీసుకుంటూ, వాళ్లంతా ప్రభుత్వంలో అత్యంత ముఖ్యమైన వాళ్లు అంటూ భరోసా ఇస్తూ, చేయి పట్టుకుని నడిపిస్తున్నాం. 10,511 జంటలకు రూ.81.64 కోట్ల లబ్ధి.ఈ రోజు ఈ పథకం ద్వారా జూలై నుంచి సెప్టెంబర్ దాకా జరిగిన పెళ్లిళ్లకు సంబంధించి 10,511 మంది జంటలను ఆశీర్వదిస్తూ వారికి ఇవాళ రూ. 81.64 లక్షల ఆర్థిక సాయాన్ని బటన్ నొక్కి నేరుగా వారి తల్లుల ఖాతాల్లోకి జమ చేస్తున్నాం.ఈ పథకంలో ఇప్పటి వరకు 3 త్రైమాని కాల్లో మూడు విడతల్లో ఈ ఆర్థిక సాయం అందించాం. 2022 అక్టోబ ర్ నుంచి మొదలు పెడితే ఇవాళ్టికి.. ఈరోజు ఇస్తున్న నాలుగో విడతతో కలిపి మొత్తం 46,062 జంటలకు రూ.349 కోట్లు ఆ తల్లుల ఖాతాల్లోకి జమ చేయడం జరుగు తోంది. గతానికీ నేటికీ తేడా.గత ప్రభుత్వంలో ఈ పరిస్థితి ఎలా ఉండేదని ఒక్కసారి బేరీజు వేసుకుంటే కొన్నివిషయాలు ఆశ్చర్యకరంగా అనిపిస్తాయి. గత ప్రభుత్వం ఏనాడూ నిజాయితీతో, చిత్తశుద్ధి తో ఒక మంచి పథకం తీసుకురావాలని, దానివల్ల పేదవాళ్లకు మంచి జరగాలని అడుగులు పడలేదు.ఒక పథకం తీసుకొస్తే ఒక ఉండాలి. ఆ ఉద్దేశం, సంకల్పం మంచిదైతే దేవుడు ఆ సంకల్పాన్ని ఆశీర్వదిస్తా డు. చేసే మంచి మనసుని ఆశీర్వది స్తాడు. పరిస్థితులు దాన్ని చేయడానికి అన్ని రకాలుగా కలిసి వస్తాయి. అటువంటి మంచి సంకల్పంతో అడుగులు ముందుకు వేసిన పథకం ఈ కళ్యాణమస్తు, షాధీ తోఫా పథకం. ఓట్లు కోసం కాదు- విజన్ తో అడుగులు.ఈ పథకం ప్రకటిం చేటప్పుడు ఎందుకు పదో తరగతి సర్టిఫికెట్, 18 సంవత్సరాలు తప్పని సరని నాతో చాలా మంది అన్నారు. అందరికీ ఇస్తే ఎక్కువ ఓట్లు వస్తాయన్నారు. నేను ఒకటే అన్నాను. ఓట్లు అన్నది, ఎన్నికలన్నవి సెకండరీ. లీడర్లుగా మనం ఉన్నప్పుడు మన సంకల్పం మంచిదై ఉండాలి. విజన్ మోస్ట్ ఇంపార్టెంట్. ఈరోజు మనం వేసే ప్రతి అడుగు లోనూ విత్తనం వేస్తున్నాం. ఈరోజు ఇదొక ప్రేరణ అంశం కావాలి. 10వ తరగతి సర్టిఫికెట్, 18 ఏళ్ల వధువుకు, 21 ఏళ్ల వరుడికి కనీస వయస్సు ఉండాలని చెబుతామో.. దానివల్ల బాల్య వివాహాలు పూర్తిగా తగ్గిపోవడమన్నది వాస్తవరూపం దాల్చుతుంది. ఇదొక పరిష్కారం .రెండోది 10వ తరగతి సర్టిఫికెట్ తప్పనిసరి చేయడం వల్ల ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లల్ని చదివిం చేందుకు మరింత ఊతం ఇస్తుంది. అమ్మఒడి అనే పథకం ఇప్పుడు ప్రతి తల్లిని మోటివేట్ చేయిస్తూ... తమ పిల్లలను చదివించే విధంగా అడుగులు వేయిస్తుంది.విద్యా వ్యవస్థ- సమూల మార్పులు.ఇప్పుడు గవర్నమెంట్ బడుల రూపురేఖలు మారుతున్నాయి. వాటిలో ఇంగ్లీష మీడియం చదువులు వచ్చాయి. నాడు నేడుతో రూపురేఖలు మారుతున్నాయి. 6వ తరగతి నుంచి ఏకంగా డిజిటల్ బోధనను క్లాస్‌రూమ్‌లోనే అందుబాటు లోకి తీసుకువస్తూ.. ఐఎఫ్‌పీల బోధన కూడా అందుబాటులోకి వచ్చింది. 3వ తరగతి నుంచి సబ్జెక్ట్ టీచర్ కాన్సెప్ట్, 8వ తరగతి పిల్లలకు ట్యాబ్స్, బైలింగువల్ టెక్ట్స్‌బుక్స్‌తో పిల్లలు గొప్పగా ఎదగాలని తాపత్రయపడుతూ అడుగులు వేస్తున్నాం. తల్లులనూ మోటివేట్ చేస్తూ...వీటన్నింటికీ తోడుగా పిల్లలను బడులకు పంపేవిధంగా... తల్లులను మోటివేట్ చేస్తూ అమ్మ ఒడి తెచ్చాం.

# బిజెపివి బ్లాక్ మెయిల్ రాజకీయాలు




విజయవాడ,నవంబర్23(( విభారె) బీజేపీ ఎంపీ జీవీఎల్ నరసింహారావు చేసిన వ్యాఖ్యలపై సీపీఐ నేత రామకృష్ణ, సిపిఎం నేత బివి రాఘవులు మండిప డ్డారు. విమర్శలకు కౌంటర్ ఇచ్చారు. గురువారం విజయవాడలో రామకృష్ణ మీడియాతో మాట్లాడుతూ.. బీజేపీ , కాంగ్రెస్ రెండు పెద్ద పార్టీలే కానీ ఆంధ్రప్రదేశ్‌లో నెగటివ్ ఓట్లలో పెద్ద పార్టీ బీజేపీయేనని అన్నారు. తెలుగుదేశం అధినేత చంద్రబాబు అరెస్టు విషయంలో బీజేపీ, జగన్ కలిసే జైలుకు పంపారని విమర్శించారు. బీజేపీ బ్లాక్ మెయిల్ రాజకీయాలు చేస్తున్నారని ఇదివరకే చెప్పాం..

**ఎంపి జివిఎల్ వ్యాఖ్యలపై లెఫ్ట్ మండిపాటు**
**మండిపడ్డ రామకృష్ణ, బివి రాఘవులు**

ఢిల్లీలో మీరు చేస్తుందేంటి.. ఢిల్లీ ఉపముఖ్యమంత్రి 6 నెలలుగా జైలులో ఉన్నారని.. ఎమ్మెల్సీ కవిత, విజయసాయి అల్లుడు అదే కేసులో బయట ఉన్నారని, బీజేపీ మద్దతు లేకపోతే బయట ఉంటారా అని ప్రశ్నించారు. బీజేపీ కూడా ఒకానొక సమయంలో ఇద్దరు ఎంపీలు మాత్రమే ఉన్నారని, తమకు ఇప్పుడు ఇద్దరే ఉన్నారని రామకృష్ణ వ్యాఖ్యానిం చారు. అయినా మేము ప్రజల తరుపున నిలబడి పోరాడతామని, ప్రజలు తలుచుకుంటే ఎవరినైనా గెలిపిస్తారని అన్నారు. ఎంతో మంది ఆంధ్రులు కమ్యూ నిస్టులుగా ఆత్మగౌరవం కోసం పోరాడా రని, మీలాంటి బ్లాక్‌మెయిల్ రాజకీయా లకు భయపడమని రామకృష్ణ స్పష్టం చేశారు. ఏపీలో జనసేనతో పొత్తుపై బీజేపీ ఎంపీ జీవీఎల్ నరసింహారావు కీలక వ్యాఖ్యలు చేశారు. జనసేన, బీజేపీ బంధంపై ఎలక్షన్లు దగ్గరపడే కొద్దీ మరింత స్పష్టత వస్తుంది. మరెవరినైనా కలుపుకోవాలా అనే దానిపై భవిష్యత్తులో చర్చిస్తాం. జనసేన పొత్తుపై మాకెలాంటి కన్ఫ్యూజన్ లేదు. 175 నియోజకవర్గాల ల్లో డిసెంబర్ నుంచి మా పార్టీ బలోపేతం అవడానికి పని చేస్తుంది. ఏపీ అధ్యక్షులు ఎవరైనా మా పార్టీ అభివృ ద్ధికే నిర్ణయాలుంటాయి. తెలంగాణలో బీఆర్ఎస్‌ను ఓడించగల పార్టీగా బీజేపీ ఉంది. ఇండియా అలయెన్స్‌లో ఉన్న ఆమ్ ఆద్మీ పార్టీ అన్ని చోట్ల పోటీ చేస్తోంది. అందరూ కలిసొచ్చినా, విడివిడిగా వచ్చినా, ఇంకో నలుగురిని తెచ్చుకున్నా మోదీదే గెలుపు. బీజేపీపై ఏ పార్టీ వ్యాఖ్య లు చేసినా వారిది అభద్రతా భావమే. కమ్యూనిష్టులు దిక్కు తోచక ప్రధాని మోదీపై అనేక ఏడుపుకొట్టు మాటలు మాట్లాడుతున్నారు. కమ్యూనిష్టులు దాదాపు కనుమరుగయ్యారు.. తెలంగాణాలో ఒకటో రెండో సీట్లు పొందారు.

# బంగాళాఖాతంలో అల్పపీడన ద్రోణికి ఛాన్స్



**పలుచోట్ల వర్షాలుకురిసే అవకాశం**
**హైదరాబాద్‌లో పలుచోట్ల వర్షం**
**వాతావరణ కేంద్రం సూచన**

విజయవాడ,నవంబర్23( విభారె) : ఆంధ్రప్రదేశ్ తీరంలోని పశ్చిమ మధ్య బంగాళాఖాతం వరకు సగటు సముద్ర మట్టం నుంచి 3.1 కిలోమీటర్ల ఎత్తు వరకు వ్యాపించి ఉన్న ద్రోణి ఈరోజు బలహీన పడిందని హైదరాబాద్ లోని వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. కింది స్థాయిలోని గాలులు తూర్పు, ఈశాన్య దిశ నుంచి తెలంగాణ రాష్ట్రం వైపుకి వీస్తున్నాయని అధికారులు తెలిపారు. దీని ప్రభావంతో ఈ రోజు, రేపు తెలంగాణా రాష్ట్రంలో తెలికపాటి నుండి మోస్తరు వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది. రాష్ట్రంలో తెలికపాటి నుండి మోస్తారు వర్షాలు కొన్ని చొట్ల కురిసే అవకాశం ఉంది. వాతావరణ హెచ్చరికలు ఏమీ జారీ చేయలేదు. హైదరాబాద్ లో ఆకాశం పాక్షికంగా మేఘావృతం అయ్యింది. ఉదయం పలుచోట్ల వర్షం కురిసింది. ఉదయం వేళల్లో హైదరాబాద్ నగరంలో పొగ మంచు ఏర్పడే అవకాశం ఉంటుంది. గరిష్ఠ, కనిష్ఠ ఉష్ణోగ్రతలు వరుసగా 30 డిగ్రీలు, 21 డిగ్రీలుగా ఉండే అవకాశం ఉంది. ఉపరితల గాలులు గంటకు 8 నుంచి 10 కిలో మీటర్ల వేగంతో తూర్పు దిశలో వీచే అవకాశం ఉంది. నిన్న గరిష్ఠ ఉష్ణోగ్రత 29 డిగ్రీలు, కనిష్ఠ ఉష్ణోగ్రత 21.1 డిగ్రీలుగా నమోదైంది. గాలిలో తేమ 79 శాతంగా నమోదైంది. ఒతర్గత తమిళనాడు, సరిహద్దు ప్రాంతమైన కేరళలో ఉపరితల ఆవర్తనం సగటు సముద్ర మట్టానికి 3.1 కిలో మీటర్ల ఎత్తులో విస్తరించింది. నవంబర్ 25 కల్లా దక్షిణ అండమాన్ సముద్రం, పరిసర ప్రాంతాల్లో ఉపరితల ఆవర్తనం ఏర్పడే అవకాశం ఉంది. దీనిప్రభావంతో నవంబర్ 26 కల్లా అల్పపీడనం ఇదే ప్రాంతంలో ఏర్పడుతుంది. ఈ అల్పపీడనం పశ్చిమ వాయువ్య దిశగా ప్రయాణించి అండమాన్ సముద్రంలో వాయుగుండంగా బలపడే అవకాశం ఉంది. సగటు సముద్ర మట్టం వద్ద తూర్పు గాలులలో ఏర్పడిన ద్రోణి ఇప్పుడు కొమరిన్ ప్రాంతం నుంచి పశ్చిమ మధ్య బంగాళాఖాతం అనగా ఆంధప్రదేశ్ తీరం వరకు సగటు సముద్ర మట్టానికి 3.1 కిలో మీటర్ల ఎత్తు వరకూ విస్తరించి తక్కువగా ప్రభావం ఉందని అమరావతిలోని వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు.

# దగాకోరు కాంగ్రెస్‌ను నమ్మొద్దు

**కాంగ్రెస్‌లో ఎవరో సిఎం అభ్యర్థో ఇంత వరకు తెలీదు**
**సబితకు ఎలాంటి గర్వం లేదు**
**ఈ జనాన్ని చూస్తుంటే సబిత గెలుపు ఖాయం : సిఎం కెసిఆర్**



హైదరాబాద్,నవంబర్23( విభారె) : రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డికి మంత్రి అనే గర్వం లేదు అని ముఖ్యమంత్రి కేసీఆర్ స్పష్టం చేశారు. ఆమె తన నియోజకవర్గం అభివృద్ధి కోసం ఎంతో కష్టపడి పని చేశారని, ఇలాంటి ఎమ్మెల్యేను ఇక్కడ ఇప్పటి వరకు చూడలేదు అని కేసీఆర్ ప్రశం సించారు. మహేశ్వరం నియోజక వర్గంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్ పాల్గొని, సబితా ఇంద్రారెడ్డికి మద్దతుగా ప్రసంగించారు. ఉదయం వర్షం పడ్డా, ఇప్పుడు పడుతూనే ఉన్న మీరు ఇంత మంది వచ్చారంటే సబిత గెలుపు ఖాయమైపోయింది. రోజు మీతో కలిసి ఉండే వ్యక్తి. సబితకు ఎంత ఓపిక ఉంటదో మీకు తెలుసు. భూదేవికి ఎంత ఓపిక ఉంటదో సబితకు అంత ఓపిక ఉంటుంది. ఆమె వేరు వ్యాపకం లేదు. సుదీర్ఘం రాజకీయ అనుభవం ఉంది. పొద్దున్నే తెల్లారి నుంచి మొదలుకుంటే రాత్రి 12 గంటల వరకు సబిత ఇంటికి పోతుంటారు. కలుస్తారు. మాట్లాడుతారు. వారి పరిధిలో ఉన్న పని వారే మంత్రిగా చేయిస్తరు. వారి పరిధి దాటి ఉంటే పట్టుబట్టి ఆ పని తన దగ్గరకు తీసు కొచ్చి చేయించే దాకా వదిలిపెట్టరు అని కేసీఆర్ తెలిపారు. ఒక సందర్భం నాకు గుర్తు ఉన్నది. బడంగ్‌పేట్, జల్‌పల్లి, మీర్‌పేట, తుక్కుగూడ.. ఇక్కడ పెద్ద ఓ క్రిటికల్ సమస్య ఉండే. కాంగ్రెస్‌లో ఉన్నటువంటి దగాకోరు, కబ్జాకోరు రాజ్యం సృష్టించిన సమస్య. చెరువులు ఉన్నాయి. వర్షాలు ఎక్కువ పడితే కిందకు నీళ్లు వదిలితే కింద కొట్టుకుపోతది. విడువకపోతే మీద కాలనీలు మునిగిపోతాయి. ఇగ చూడు తంట ఎట్ల ఉంటదో. ముం దు నొయ్యి వెను గొయ్యి. అదంతా కాంగ్రెస్ రాజ్యం సృష్టించిన కథ. పర్మిషన్లు ఇస్తే తగిన బందోబస్తు చేయాలి కదా..? రెండు, మూడేండ్ల కింద భయంకరమైన వర్షాలు పడుతున్నాయి. ఆమె స్వయంగా అక్కడ తిరిగి, ఆ ఫోటోలు, వీడియో లు చూపించి, ఈ సమస్య పరిష్కారం కావాలని చెప్పారు.

# తెలంగాణను బొందలగడ్డగా మార్చిన కెసిఆర్

**దుబ్బాకను విస్మరించిన బిఆర్ఎస్, బిజెపి నేతలు**
**ఇక్కడి నిధులు మళ్లించిన ఘనుడు హరీష్ రావు**
**కొత్త ప్రభాకర్ రెడ్డి పాతచితంకాయ**
**చెరుకు తనయుడిని ఆశర్వదించి గెలిపించాలి**
**దుబ్బాక సభలో పిసిసి చీఫ్ రేవంత్ పిలుపు**



దుబ్బాక,నవంబర్23 ( విభారె) :తెలంగాణను కేసీఆర్ బొందలగడ్డ తెలంగాణగా మార్చారని పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఎద్దేవా చేశారు. కేసీఆర్ బక్కోడు కాదని.. భూ బకాసురుడు అని అన్నారు. ఆయన ఫామ్ హౌస్ లో పడుకునే కుంభకర్ణుడు అని ఎద్దేవా చేశారు. సిద్దిపేట జిల్లా దుబ్బాక నియోజ కవర్గంలో నిర్వహించిన కాంగ్రెస్ విజయభేరీ సభలో రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. చెరుకు ముత్యం రెడ్డి ఈప్రాంత అభివృద్ధికి ఎంతగానో కృషి చేశారని అన్నారు. ఈ ప్రాంతా నికి ఇవ్వాల్సిన నిధులను కేసీఆర్ సిద్దిపేటకు తరలించకుండా చెరుకు ముత్యం రెడ్డి కొట్లాడిండు. కాంగ్రెస్ హయాం లోనే ఈ ప్రాంతం అభివృద్ధి చెందిం ది. దుబ్బాకకు నిధులు రాకుండా సిద్దిపేటకు తరలిం చుకుపోవడం మామా, అల్లుళ్లకు అలవాటైంది. కేంద్రం నిధులు తెచ్చి రఘునందన్ రావు దుబ్బాకను అభివృద్ధి చేస్తానన్నారు. మూడేళ్లలో ఇచ్చిన మాట నిలబెట్టుకోని రఘునందన్ కు మళ్లీ ఓటు అడిగే హక్కు లేదన్నారు. ఈ ప్రాంతానికి 10వేల కోట్లు తెచ్చి అభివృద్ధి చేసి ఉంటే ఆయనకు ఆ హక్కు ఉండేది. పార్టీ రాజకీయ కుమ్ములాటల్లో బిజీగా ఉండు తప్పు... ఈ ప్రాంత అభివృద్ధికోసం చేసిందేమీ లేదన్నారు. కొత్త ప్రభాకర్ రెడ్డి పేరులోనే కొత్త ఉంది తప్పు.. ఆయన పాతచింతకాయ పచ్చడే. దొర గడీలో కాపలా ఉండే ప్రభాకర్.. ఎందుకు దుబ్బాకను రెవెన్యూ డివిజన్ చేయలేదన్నారు. ఎందుకు దుబ్బాకకు నిధులు తెప్పించలేదో చెప్పాలన్నారు. ఎందుకు ఈ దుబ్బాకకు పీజీ కాలేజీ తీసుకురాలేదు? ఎందుకు ఇక్కడి ప్రజలకు డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇవ్వలేదు. పదేళ్లుగా ఎంపీగా ఉన్న ప్రభాకర్ రెడ్డి ఈ ప్రాంతానికి చేసిందేం లేదు.. కేసీఆర్ గడీలో పెద్ద జీతగాడిలా.. బంట్రోతులా పనిచేశాడు

# సంపాదకీయం

గురువారం 23-11-2023

## ఎయిర్ పొల్యూషన్ కు ఫుల్ స్టాప్ ఎప్పుడు


ఢిల్లీ మహానగరం ఇప్పటికే వాయుకాలుష్యంతో ఉక్కిరిబిక్కిరవుతోంది. చలిని తట్టుకోవడానికి చలిమంటలు వేయడం, పంట పూర్తయిన తర్వాత కొయ్యకాళ్లను కాల్చడం, రవాణా వాహనాల నుంచి వచ్చే పొగ, అవి నిరంతరం లేపే ధూళి... ఇవన్నీ వాయు నాణ్యతను దారుణంగా తగ్గిస్తున్నాయి. వాయు కాలుష్య సమస్య ఢిల్లీలో తీవ్రంగా ఉన్నప్పటికీ, దేశంలోని అన్ని ప్రధాన నగరాల్లోనూ ఇది పట్టించుకోవాల్సిన అంశమే. ఈ తీవ్ర సమస్యను ఎదుర్కోవడానికి, ఉద్గారాల జాబితా అని చెబుతున్న కారకాల పరిమాణంపై కేవల సమాచారం సరిపోదు. ఈ ఉద్గారాల మూలాలపై డేటా అందుబాటు లోకి వచ్చినప్పుడు మాత్రమే ప్రభావవంతమైన వ్యూహాలను అభివృద్ధి చేయవచ్చు. ప్రాథమికంగా ఉన్న సమాచారంతో కొన్ని సమర్థవంత మార్గాలనైతే చేపట్టవచ్చు. చలిని తట్టుకోవడానికి కలపను కాల్చడం, తదుపరి పంటకు నేలను సిద్ధం చేయడం కోసం పంట కోతల తర్వాత మిగిలిన చెత్తను తగులబెట్టడం, రవాణా వాహనాల నుంచి ఉద్గారాలు వెలువడటం, అనేక మూలాధారాల నుండి వచ్చే ధూళి కలిసి ఒక ప్రాణాంతక మిశ్రమాన్ని సృష్టిస్తాయి. కొన్నేళ్లుగా ప్రజలు తమ నివాసాల నుంచి బయటకు రావడం కూడా క్షేమకరం కాని పరిస్థితి. స్పష్టంగా చెప్పాలంటే, ఇది కొనసాగకూడదు. పరిష్కారాన్ని కనుగొనడానికి, ఢిల్లీ ప్రభుత్వం గాలి నాణ్యతా నిర్వహణ కోసం ఒక కమిషన్‌ను కూడా ఏర్పాటు చేసింది. ఈ తీవ్ర సమస్యను ఎదుర్కోవటానికి వ్యూహాలను రూపొందించడం కోసం, ఉద్గారాల జాబితా అని చెబుతున్న కాలుష్య కారకాల పరిమాణంపై కేవలం సమాచారం సరిపోదు. ఈ ఉద్గారాల మూలాలపై డేటా అందుబాటులోకి వచ్చినప్పుడు మాత్రమే ప్రభావ వంతమైన వ్యూహాలను అభివృద్ధి చేయవచ్చు. వాటి కాలాను గుణమైన వైవిధ్యాలతోపాటు, ఈ ప్రతి ఒక్క మూలాధారం నుండి ఉద్గారాల వాటా ఎంత అనేది కీలకం. గాలి నాణ్యతా నిపుణులు దీనినే మూల విభజనగా సూచిస్తారు. సరళంగా చెప్పాలంటే, మనం ఎదుర్కొనే కాలుష్య స్థాయికి వివిధ కార్యకలాపాలు ఎలా కారణం అవుతున్నాయనేది ఇది మనకు తెలియజేస్తుంది. ఈ ప్రతి మూలాధారం నుండి వచ్చే మొత్తం ఉద్గారాల వాటా ఏడాది పొడవునా లేదా రోజంతా కూడా స్థిరంగా ఉండదు. ఇంకా, అవి నగరంలోని వివిధ ప్రాంతాలలో కూడా మారుతూ ఉంటాయి. అందువల్ల, రోజులో ఏ సమయంలో లేదా సంవత్సరంలో ఏకాలంలో, లేదా నగరంలోని ఏయే ప్రదేశాలలో కాలుష్యానికి దోహద పడుతున్నవి ఏమిటన్నది అర్థం చేసుకోవడం ముఖ్యం. నిపుణులు మూలాలను కనుగొనడానికి ప్రయత్నించినప్పుడు సాధారణంగా నాలుగు ముఖ్యమైన అధ్యయనాలను సూచిస్తుంటారు. అవి: ఒకటి, ఢిల్లీ కోసం... ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, కాన్పూర్ సమర్పించిన కాలుష్య మూలాల విభజన, మూలాల జాబితా (2015); రెండు, ది ఎనర్జీ అండ్ రిసోర్సెస్ ఇన్‌స్టిట్యూట్ (తేరి) అధ్యయనం (2018); మూడు, ఆటోమోటివ్ రీసెర్చ్ అసోసి యేషన్ ఆఫ్ ఇండియా అధ్యయనం (2018); ఇక నాలుగవది, సిస్టమ్ ఆఫ్ ఎయిర్?క్వాలిటీ అండ్ వెదర్ ఫోర్‌కాస్టింగ్ అండ్ రీసెర్చ్(సఫర్) అధ్యయనం (2018). గాలి కాలుష్యానికి వివిధ కారకాలు అందిస్తున్న సాపేక్ష సహ కారంలో గణనీయ స్థాయిలో సీజన్ పరమైన తేడాలు ఉన్నట్లు ఈ అధ్యయనాలు చూపుతున్నాయి. వేసవిలో, ధూళి ప్రభావం దాదాపు 31?34 శాతం వరకు పెరుగుతుంది. శీతాకాలంలో దాని వాటా 6?15 శాతం వరకు తగ్గుతుంది. వాహనాలు, పరిశ్రమలు, బయోమాస్ దహనం తోడ్పాటు శీతాకాలంలో దాదాపు 85?94 శాతం వరకు పెరుగుతుంది. ముఖ్యంగా ద్వితీయ కణాల వాటా (సల్ఫర్ డయా క్సైడ్, నైట్రోజన్ ఆక్సైడ్లు, అమ్మోనియా, అస్థిర కర్బన సమ్మేళనాలు వంటి దహన మూలాల నుండి వాతావరణంలో ఏర్పడేవి) శీతాకాలంలో 26?30 శాతంగా, వేసవిలో 15?17 శాతంగా ఉంటుంది. స్పష్టంగా, రవాణా, రహదారిపై ధూళి అనేవి సంవత్సరం పొడవునా గాలి కాలుష్యానికి ముఖ్యమైన దోహదకారులు. అయితే, అధ్యయనాలు జరిగిన సమయంలో కొయ్యకాళ్ల దహనం ప్రధాన సమస్యగా లేదు. అందువల్ల దాని ప్రభావం గురించి తగినంత సమాచారం లేదు. అయినప్పటికీ, గాలి కాలుష్యానికి అధికంగా దోహదం చేస్తున్న కొయ్యకాళ్ల దహనం ఒక నెల వ్యవధిలో మాత్రమే జరుగుతుందిరహదారిపై ధూళిని తగ్గించడానికి, మోటారు వాహనాల నుండి ఉద్గారాలను తగ్గించడానికి తీసుకోగల చర్యలు దీర్ఘకాలికమైనవి. రహదారి దుమ్ముతో వ్యవహరించడానికి రోడ్డు పక్కలను పచ్చగా మార్చడం లేదా వాటిపై నీటిని చిలకరించడానికి గట్టి ప్రయత్నం అవసరం. ఢిల్లీ ప్రభుత్వం దీన్ని తప్పనిసరి చేయాలి. రవాణా రంగం నుండి ఉద్గారాలను తగ్గించడానికి అనేక విధాలుగా ప్రయత్నించవచ్చు. వాటిలో ముఖ్యమైనది వ్యక్తిగత మోటారు వాహనాల నుండి ప్రజా రవాణాకు మారేలా గణనీయంగా ప్రభావితం చేయడం. ఢిల్లీ నగరంలో ఇప్పటికే 400 కిలోమీటర్ల మెట్రో రైలు నెట్‌వర్క్ పనిచేస్తుండగా, చిట్టచివరి గమ్యం వరకూ అనుసంధానం లేకపోవడం వల్ల దాని వినియోగానికి ఆటంకం ఏర్పడుతోంది. మెట్రో రైలు వ్యవస్థను పూర్తి చేయడానికి, పబ్లిక్ బస్సు వ్యవస్థలను విస్తృతంగా పెంచడం, మెరుగుపరచడం ఎంతగానో అవసరం. వ్యక్తిగత మోటారు వాహన వినియోగదారులు కూడా ఆకర్షితులయ్యేలా అధిక నాణ్యతా సేవలను అందించే స్థానిక బస్సు సేవలను నిర్వహించడం అవసరం. ఇరుగుపొరుగు వారికి సేవ చేయడానికి స్థానిక సర్క్యులేటర్ సేవలను నిర్వహించడం కూడా సరైన దిశలో ఒక అడుగు. అత్యధికంగా ట్రాఫిక్ ఉండే రహదారులను గుర్తించడం ద్వారా వాటిని వన్ వేలుగా మార్చడం, ట్రాఫిక్ ప్రవాహాన్ని సులభతరం చేయడానికి, పనిలేకుండా ఉన్న వాహనాల నుండి ఉద్గారాలను తగ్గించడానికి దోహదపడుతుంది. ఇంటెలిజెంట్ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ సిస్టమ్స్‌ను (ఐటీఎంఎస్) పరిచయం చేయడం కూడా ట్రాఫిక్ ప్రవాహాన్ని మెరుగుపరచడానికీ, నిష్క్రియాత్మక ఉద్గారాలను తగ్గించడానికీ మరొక మార్గం. ఇటీవల ప్రతిపాదించిన ప్రీమియం బస్ అగ్రిగేటర్ పథకం సరైన దిశలో ఒక అడుగు. పార్కింగ్ రుసుములను పెంచడంతోపాటు, రద్దీ సమయంలో అధికంగా వసూలు చేసే వ్యవస్థను ప్రవేశపెట్టడం వలన ప్రజలు వారి వ్యక్తిగత మోటారు వాహనాలను ఉపయోగించకుండా నిరోధించ వచ్చు. ఎలక్ట్రిక్ చలనశీలతకు ఇటీవల ఏర్పడుతున్న ప్రాధాన్యత కూడా సరైన దిశలో మరొక అడుగు అని చెప్పాలి. ఎందుకంటే ఎలక్ట్రిక్ వాహనాలు వాస్తవంగా ఎటువంటి కాలుష్యాన్నీ విడుదల చేయవు. మరొక ముఖ్యమైన కాలుష్య సహకారి ఏదంటే, ముఖ్యంగా చలికాలంలో వెచ్చగా ఉండటానికి పేద పౌరులు కట్టెలను కాల్చడం.

# డోన్ నియోజకవర్గాన్ని కే.ఈ. కుటుంబం విడిచి వెళ్లదు...



విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి :-నవంబర్ 23 డోన్ పట్టణంలోని మధు ఫంక్షన్ హాల్ లో మాజీ మంత్రి, ఎమ్మెల్సీ కే.ఈ. ప్రభాకర్ తన పుట్టినరోజు వేడుకలను ఆయన అభిమానుల నడుమన ఎంతో ఆర్భాటంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయంగా ఓనమాలు నేర్పి రాజకీయ భవిష్యత్తును ఇచ్చిన డోన్ నియోజకవర్గాన్ని కే.ఈ. కుటుంబం మరిచడం, విడిచి వెళ్లబోయేది లేదన్నారు. తెలుగు దేశం పార్టీ తరఫున డోన్ నియోజకవర్గానికి ఎమ్మెల్యే అభ్యర్థిని అని చెప్పుకునే అతను గెలిచిన వెంటనే డోన్ 16,000 బేతంచెర్ల 11000, ప్యాపిలి మండలాలలో 4500 ఇంటి స్థలాలు పంచుతానని చెప్పుకోవడం హాస్యాస్పదమని ఎందుకంటే ఇన్ని వేల ఇంటి స్థలాలకు కనీసం 720 ఎకరాల భూమి తప్పనిసరి అది ప్రభుత్వ పరంగా చూసిన డోన్ చుట్టుపక్కల గాని మరి ఏ ఇతర చోట్ల అంత భూమి లేదు. ఒకవేళ కొనాలన్న ఎన్నో కోట్ల అవుతుంది. కుటుంబానికి మొత్తం కలిపితే 40 ఎకరాల భూమి లేనివారు ప్రజలకు మాయ మాటలు చెప్పడం సమంజసం కాదన్నారు. ప్రస్తుత ఆర్థిక శాఖ మంత్రితో లోపాయికారి ఒప్పందం కుదుర్చుకొని అటు పార్టీని, ఇటు ప్రజలను మభ్యపెడుతున్నారని, అందరి మైనింగ్లు, వ్యాపారాలు అధికార పార్టీ నాయకుల వల్ల ఇబ్బందులకు గురైతున్నప్పటికీ ఆయన మైనింగ్ మటుకు ఏదేచ్ఛగా సాగుతున్నాయన్నారు. కనీసం సొంత గ్రామంలో వార్డ్ మెంబర్గా కూడా నెగ్గలేని వ్యక్తి ఒకేసారి ఎమ్మెల్యే పదవికి ఆశపడడమనేది ఉట్టికెరగలలేనమ్మ స్వర్గానికి ఎగిరింది అన్నట్లు ఉంది. కోట్ల సుజాతమ్మ డోన్ నియోజకవర్గం లో ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు అతను ఎంత మందిని ఇబ్బందులకు గురి చేశారో ఎవరు మర్చిపోలేదని వారు ఏ విధంగా సహకరిస్తారని ప్రశ్నించారు. డబ్బులు ఇచ్చి కార్యకర్తలను తెచ్చుకోవడం కాదు ఒక్క పిలుపుకు అభిమానంతో వేల సంఖ్యలో కదిలి వచ్చిన ప్రజలు కార్యకర్తలు కే.ఈ.కుటుంబానికి ఉన్నారన్నారు. మాజీ సీఎం కోట్ల విజయభాస్కర్ రెడ్డి ఈయన ఆగడాలు భరించలేక పీడీ ఆక్ట్ పెట్టారని గుర్తు చేశారు. పక్క నియోజకవర్గానికి చెందిన నాయకుడు హింస ఫైనాన్స్ ద్వారా అందరినీ హింసించి బాగా సంపాదించారని ఆయన అండదండలతో ఇక్కడ నియోజకవర్గంలో డబ్బు పంచి గెలవాలనుకోవడం అవివేకమని తన సొంత నియోజకవర్గానికి ఖర్చుపెట్టని వ్యక్తి ఇక్కడ ఎలా ఖర్చు చేస్తాడో ఒకసారి ఆలోచించుకోవాలన్నారు. ఇప్పటికే డోన్ నియోజకవర్గంలో ఐదు సార్లు తెలుగుదేశం పార్టీ తరఫున సర్వే నిర్వహించినప్పటికీ ఒక్క సర్వేలో కూడా అనుకూలమైన రిపోర్టు రాలేదంటే ప్రజలకు అతనిపై ఏ విధమైన నమ్మకం వుందో తెలుస్తుందన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకత్వం కూడా ప్రత్యర్థిని ఎదుర్కొనే సమర్థత గల నాయకుడికి స్థానం ఇవ్వాలే కానీ ఎవరికి పడితే వారికి ఇవ్వాలనుకోడం సమంజసం కాదన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు వర్షాలు కురవలేదని ఎన్నో మండలాలను కరువు మండలాలుగా ప్రకటించామని డోన్ నియోజకవర్గం నుంచి గెలిచి ఆర్థిక మంత్రి అయి నియోజకవర్గంలోని డోన్, ప్యాపిలి మండలాలను కూడా కరువు మండలాలుగా ప్రకటించకపోవడం ఏంటని ఎద్దేవా చేశారు. డోన్ నియోజకవర్గం అభివృద్ధిపై వారి హయాంలో ఉన్నప్పటికీ ఇప్పటికీ బహిరంగ చర్చకు నేను సిద్ధమేనన్నారు. డోన్ నియోజకవర్గం నుంచి కేఈ కుటుంబం పలుమార్లు ఎమ్మెల్యేలుగా గెలుపొంది అభివృద్ధి చేపట్టి ప్రజల మనసులో చెరగని ముద్రను వేసుకోవడం జరిగిందని ఇప్పుడు ఎవరో వచ్చారని ప్రజల నమ్మకాన్ని వారి చేతులలో పెట్టడానికి మేము సిద్ధంగా లేమన్నారు.

# ప్రభుత్వ సాయాన్ని సద్వినియోగం చేసుకోవాలి... జిల్లా కలెక్టర్ పి. అరుణ్ బాబు



పుట్టపర్తి, నవంబర్ 23 (ఆంధ్రరేఖ స్టాఫ్ రిపోర్టర్) ఎస్సీ ఎస్టీ , బీసీ ,మైనార్టీ కుటుంబాల్లోని అర్హులైన నిరుపేద ప్రజలు ప్రభుత్వ ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పి. అరుణ్ బాబు తెలిపారు. గురువారం ఉదయం తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్. జగన్ మోహన్ రెడ్డి అర్హులైన లబ్ధిదారులకు వైయస్సార్ కళ్యాణమస్తు వైయస్సార్ షాది తోఫా ద్వారా ఆర్థిక సహాయాన్ని బటన్ నొక్కి నేరుగా వధూల తల్లుల ఖాతాల్లోకి జమ చేసే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పుట్టపర్తి కలెక్టరేట్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ పి. అరుణ్ బాబు, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ ఆవుటాల రమణారెడ్డి, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి శివరంగ ప్రసాద్, పలువురు లబ్ధిదారులు మరియు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న వైయస్సార్ కళ్యాణమస్తు వైయస్సార్ షాదీ తోఫాలను అర్హులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. జిల్లాలో జూలై- సెప్టెంబర్ 2023 త్రైమాసికంలో వివాహం చేసుకున్న అర్హులైన లబ్ధిదారులకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి బటన్ నొక్కి నేరుగా లబ్ధిదారుల తల్లుల ఖాతాల్లో జమ చేయనున్నట్లు తెలిపారు. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు, దివ్యాంగులు భవన నిర్మాణ కార్మికుల కుటుంబాల్లోని ఆడపిల్లలకు ప్రోత్సహించే క్రమంలో ఈ యొక్క కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం ద్వారా అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ పథకానికి సంబంధించిన ప్రభుత్వ నిబంధనలను అనుసరించి రాబోయే రోజుల్లో అర్హులైన కుటుంబాలు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కళ్యాణమస్తు షాదీ తోఫా పథకం సంబంధించిరూ. ఎస్సీ, ఎస్టీలకు రూ. 1,00,000, అలాగే ఎస్సీ, ఎస్టీ కులాంతర వివాహం చేసుకున్న వారికి రూ. 1,20,000లు, బీసీలకు రూ. 50 వేలు, బీసీ కులాంతర వివాహాలు చేసుకున్న వారికి రూ. 75,000, మైనార్టీ లకు రూ 1, 00,000 వికలాంగులకు రూ .1,50,000 గుర్తింపబడిన భవన నిర్మాణ కార్మికులకు రూ. 40,000 అరులైన లబ్ధిదారులకు ప్రభుత్వం ద్వారా ఆర్థిక సాయం అందించడం జరుగుతున్నదని కలెక్టర్ తెలిపారు. ప్రస్తుతం జిల్లాలో మొత్తం 329మంది వివిధ ప్రాంతాల కు చెందిన లబ్ధిదారులకు రూ. 2 కోట్ల 35లక్షల 25 వేల రూపాయలు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేతుల మీదుగా పంపిణీ జరుగుతున్నదని తెలిపారు. ఇందులో ఎస్సీ కుటుంబాలకు సంబంధించి 47 మంది లబ్ధిదారులు, ఎస్టి 17, బీసీ 193, మైనారిటీ 49, వికలాంగులు 03,ఓసి 09 మంది లబ్ధి పొందుతున్నట్లు తెలిపారు. అర్హులందరికీ ఎంతో పారదర్శంగా అమలు చేస్తున్న ఈ పథకాల పై అవగాహన చేసుకుని పేద ప్రజలు లబ్ధి చెందాలని జిల్లా కలెక్టర్ కోరారు. ముఖ్యంగా ఎస్సీ ,ఎస్టీ, బీసీ, మైనార్టీ కుటుంబాలలోని వధువుల తల్లిదండ్రులను ఆర్థికంగా ఆదుకోవడం కోసం, ఆడపిల్లల చదువుకో మరింత గా ప్రోత్సహించేందుకు ప్రభుత్వం వైయస్సార్, కళ్యాణమస్తు వైయస్సార్ షాదీ తోఫా వంటి పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందని తెలిపారు. అనంతరం శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి కి సంబంధించిన లబ్ధిదారులకు మెగా చెక్కును జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు. నేడు ప్రభుత్వం ద్వారా అందించిన ఆర్థిక సహాయాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. అంతకు ముందుజిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ ఆవుటాల రమణారెడ్డి మాట్లాడుతూ పేద కుటుంబాల అభివృద్ధికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నిరతరం పేద ప్రజల సంక్షేమానికి అభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వంతోపాటు ఎస్సీ ,ఎస్టీ, బీసీ, మైనారిటీ కుటుంబాల్లోని నిరుపేద కుటుంబాల్లోని తల్లులు కూడా ఆడపిల్లలను ప్రోత్సహించేందుకు కృషి చేయాలి అన్నారు. ప్రస్తుత తరుణంలో పెళ్లి చేయాలంటే ఆ కుటుంబాలకు ఎంతో భారమైన కష్టతరమైన పని అని ప్రస్తుత ప్రభుత్వం సామాజిక బాధ్యతతో పేద ప్రజలకు అండగా నిలవాలన్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వైయస్సార్ కళ్యాణమస్తు, వైయస్సార్ షాది తోఫా పథకమును అమలు చేస్తున్నట్లు తెలిపారు. అర్హులు అందరూ కూడా ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# జీలుగుమిల్లి పోలీసు సర్కిల్ కార్యాలయాన్ని సందర్శించిన డి ఐ జి మరియు ఎస్పీ



జీలుగుమిల్లి నవంబర్ 23,ఏలూరు జిల్లా జీలుగుమిల్లి సర్కిల్ కార్యాలయాన్ని వార్షిక తనిఖీలో భాగంగా ఏలూరు జిల్లా డిఐజి జి అశోక్ కుమార్ మరియు జిల్లా ఎస్పీ మేరీ ప్రశాంతి సందర్శించారు ఈ సందర్భంగా డిఐజి మాట్లాడుతూ వార్షిక తనిఖీలో భాగంగా పలు రికార్డులను పరిశీలించి అనంతరం తెలంగాణ ఎన్నికల దృష్ట్యా అంతర్రాష్ట్ర సరిహద్దు చెక్ పోస్ట్ ను పరిశీలించడం జరిగిందన్నారుమరియు అంతర్రాష్ట్ర సరిహద్దు వద్దఅక్రమరవాణాను అరికట్టడములో సిబ్బంది చిత్తశుద్ధితో పనిచేయాలని అని అన్నారు సర్కిల్ పరిధిలోఉన్నశాంతిభద్రతలను సక్రమంగా పర్యవేక్షించమని అన్నారు ఈ కార్యక్రమంలో జీలుగుమిల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్వెంకటేశ్వరరావు సబ్ ఇన్స్పెక్టర్ విచంద్రశేఖర్మరియుపోలవరంసిఐ విజయబాబుసబ్ ఇన్స్పెక్టర్పవన్ కుమార్ సబ్ ఇన్స్పెక్టర్ సురేంద్రబాబు మరియుస్టేషన్ల సిబ్బంది పాల్గొన్నారు

## నన్ను మిత్రుడిగానే చూడండి.. శత్రువుగా చూస్తే తట్టుకోలేరు : పరిటాల శ్రీరామ్


శ్రీసత్యసాయి జిల్లా,నవంబర్23 పరిటాల శ్రీరామ్‌ను మిత్రుడిగానే చూడాలని.. శత్రువుగా చూస్తే తట్టుకోలేరని ధర్మవరం నియోజకవర్గ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. గురువారం పరిటాల శ్రీరామ్, ఎంపీ రామ్మోహన్ నాయుడు భారీ బైక్ ర్యాలీ తాడిమర్రి మండలం నిడిగల్లు గ్రామానికి చేరుకుంది. చెట్లు నరికే విష సంస్కృతికి వ్యతిరేకంగా భారీ బహిరంగ సభ ఏర్పాటు చేయగా పరిటాల శ్రీరామ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ.. తాను అందరికీ మంచి చేయాలనే ముందుకు వచ్చానన్నారు. ఇక్కడ చెట్లు నరికి సాంస్కృతి చూసి.. చాలా బాధ కల్గించిందన్నారు. ఈ విష సంస్కృతికి ముగింపు పలకాలన్న ఉద్దేశ్యంతో మొక్కలు పంచడం మొదలు పెట్టా నని తెలిపారు. పరిటాల రవీంద్ర స్ఫూర్తితో ఇది మొదలు పెట్టినట్లు చెప్పారు. అప్పట్లో ప్రత్యర్థులు ఇళ్లు కూల్చివేస్తే.. పరిటాల రవి ఇళ్లు కట్టించారని.. ఆయన రక్తం మాత్రమే కాదు.. ఆశయాలు కూడా పంచుకు న్నామన్నారు. అందుకే పది చెట్లు నరికితే 100 చెట్లు పంచుతానని.. 100నరికితే 1000, వెయ్యి నరికితే 10వేలు, 10వేలు నరికితే లక్ష చెట్లు పెంచుతామని చెప్పుకొచ్చారు. ఇది ఎన్నికల కోసం, రాజకీయాల కోసం చేసిన కార్యక్రమం కాదని.. ఈ కార్యక్రమం వెనుక తన తల్లి ప్రోత్సా హం ఉందన్నారు. ఎంపీ రామ్మో హన్ నాయుడు రాష్ట్ర ప్రయోజనాల కోసం ఎర్రన్నాయుడు తరహాలో పోరాడుతున్నారన్నారు.

## మృతి పట్ల సంతాపం తెలిపిన గౌతమ్ రెడ్డి...



విభారే న్యూస్డోన్మాప్రతినిధి:-నవంబర్23బేతంచేర్లమండలం, శంకలా పురంగ్రామంలోచిన్నవేంకటేష్ మరణించడంతో డోన్ నియోజక వర్గ టిడిపి యువనాయకులుధర్మవరంమన్నేగౌతమ్రెడ్డి వారి భౌతిక కాయాన్నిపూలమాల వేసి నివాళులు అర్పిస్తూ వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

## వివాహ వేడుకల్లో హాజరైనసుబ్బారెడ్డి...



విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి :-నవంబర్ 23 డోన్ పట్టణంలో సాయి ఫంక్షన్ హాల్ నందుసోమరమేష్ కుమారుడువివాహమునకు అలాగేవైయస్సార్ నగర్ శివాలయం నందు ధర్మవరం గ్రామానికి చెందిన పెద్ద తోటయ్య కుమార్తె వివాహమునకు హాజరైన డోన్ నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి మరియు టిడిపి నాయకులు..

# ప్రచారం చేయనున్న నారా రోహిత్

తిరుపతి, నవంబర్ 23, నారా రోహిత్..టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు తమ్ముడు రామ్మూర్తి నాయుడు తనయుడు. అంటే చంద్రబాబు నాయుడుకు కుమారుడి వరుస. సినిమాల్లో నారా రోహిత్ తన టాలెంట్‌తో తెలుగు ప్రేక్షకులకు దగ్గరయ్యారు. రోహిత్ సినిమాలు అంత సూపర్ డూపర్ హిట్ కాకపోయినా ఫ్యామిలీ హీరోగా అందరి మన్నలను అందుకున్నారు. ఇకపోతే నారా వారి కుటుంబం అంటే తెలుగుదేశం కుటుంబం అనడంలో ఎలాంటి సందేహం లేదు. ఒకవైపు సినిమాలతో బిజీగా ఉంటూనే మరోవైపు రాజకీయాల్లో సైతం దూకుడుగా ఉంటారు నారా రోహిత్. ఏ ఎన్నికలు వచ్చినా టీడీపీ తరఫున ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారు. అంతేకాదు పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు తానున్నానంటూ ముందుకు వస్తారు. అంతేకాదు తన పెదనాన్న టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడుపై విమర్శలకు స్ట్రాంగ్ కౌంటర్ ఇస్తుంటారు. అలాగే పెద్దమ్మ నారా భువనేశ్వరి జోలికి ఎవరైనా వస్తే వదిలిపెట్టరు. ఇక సోదరుడు నారా లోకేశ్ ఏ కార్యక్రమం చేసినా లక్ష్మణుడి మాదిరిగా వెన్నంటి నిలుస్తారు. ఇవన్నీ ఒక ఎత్తైతే నిత్యం రాజకీయాలపై అవగాహన పెంచుకుంటారు నారా రోహిత్. రాజకీయాల్లో ఏం జరుగుతుంది.. ఎలా స్పందించాలనేది రోహిత్‌కు బాగా తెలుసు. అసెంబ్లీలో నారా భువనేశ్వరిపై వైసీపీ ఎమ్మెల్యే చేసిన ఆరోపణల నేపథ్యంలో రోహిత్ ఘాటుగా స్పందించారు. కాలం ఎప్పుడూ ఒకేలా ఉండదన్న విషయాన్ని ఈ వికృత క్రీడల వెనుక సూత్రధారి గుర్తుపెట్టుకోవాలంటూ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. ఇకపోతే జూనియర్ ఎన్టీఆర్ రావాలి రావాలి అంటూ అభిమానులు నినాదాలు చేస్తున్నప్పుడు ఆచి తూచి స్పందించారు. తారక్ ఖచ్చితంగా రాజకీయాల్లోకి వస్తారని చెప్పుకొచ్చారు. పార్టీకి అవసరమైనప్పుడు జూనియర్ ఎన్టీఆర్ ముఖ్యపాత్ర పోషిస్తారని వెల్లడించి వారిని శాంతింపజేశారు. అలాగే చంద్రబాబు నాయుడుకు జైల్లో అనారోగ్యంగా ఉన్నప్పుడు వైద్యం అందడంలేదన్న అంశంపైనా ఘాటుగా ప్రశ్నించారు. మరోవైపు విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణపైనా స్పందించిన సంగతి తెలిసిందే. ఇలా కుటుంబంపై మక్కువ.. తెలుగుదేశం పార్టీ అంటే విపరీతమైన అభిమానంతోపాటు రాష్ట్ర రాజకీయాలపట్ల అవగాహన కలిగిన వ్యక్తి నారా రోహిత్. ఈ నేపథ్యంలో నారా రోహిత్‌ను టీడీపీ త్వరలోనే స్టార్ కాంపైనర్‌గా ప్రకటించబోతుందని పార్టీ వర్గాల నుంచి సమాచారం అందుతుంది. అసెంబ్లీ సమావేశాల్లో ప్రతిపక్ష నేత చంద్రబాబు కుటుంబ సభ్యులపై వైసీపీ ఎమ్మెల్యేలు



తీవ్ర వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. ఈ అంశంలోనూ నారా రోహిత్ స్పందించారు. అసెంబ్లీ చర్చల్లో కుటుంబ సభ్యుల ప్రస్తావన తీసుకొచ్చి అసభ్యంగా మాట్లాడటం క్షమార్హం కాదంటూ ఘాటుగా హెచ్చరించారు. శిశుపాలుడి వంద తప్పులు పూర్తైనట్లు, వైసీపీ వంద తప్పులు పూర్తయ్యాయంటూ మండిపడ్డారు. కాలం ఎప్పుడూ ఒకేలా ఉండదన్న విషయాన్ని ఈ వికృత క్రీడల వెనుక సూత్రధారి గుర్తుపెట్టుకోవాలని హితువు పలికారు. ప్రతి ఒక్క తెలుగుదేశం సైనికుడు వైసీపీ దుశ్శాసనుల భరతం పడతారని వార్నింగ్ ఇచ్చారు. చంద్రబాబునాయుడు సతీమణి భువనేశ్వరిని అసభ్య పదజాలంతో దూషించటంగ్ర్ఘ్ఞంతికరమని విచారం వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీలో జూనియర్ ఎన్టీఆర్ రోల్‌పైనా నారా రోహిత్ ఇటీవలే ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో వైసీపీ డెఫెన్స్‌లో పడిందని చెప్పుకొచ్చారు. వరుస పరాభవాలతో ఏం చేయాలో తెలియక పుంజుకుంటున్న టీడీపీపై బురదజల్లే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. యువత రాజకీయాల్లోకి రావాల్సిన సమయం ఆసన్నమైందని రోహిత్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జూనియర్ ఎన్టీఆర్ పొలిటికల్ ఎంట్రీపై అభిమానులు ప్రశ్నించారు. తారక్ పొలిటికల్ ఎంట్రీపై రోహిత్ కీలక వ్యాఖ్యలు చేశారు. తారక్ ఖచ్చితంగా రాజకీయాల్లోకి వస్తారని చెప్పుకొచ్చారు. పార్టీకి అవసరమైనప్పుడు జూనియర్ ఎన్టీఆర్ ముఖ్యపాత్ర పోషిస్తారని తెలిపారు. తారక్ సేవలను పార్టీ ఖచ్చితంగా వినియోగించుకుంటుందని అందుకు సమయం సందర్భం రావాలని నారా రోహిత్ వెల్లడించారు.విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సాగుతున్న పోరాటంలో నేను సైతం అంటూ నారా రోహిత్ వారికి మద్దతు తెలిపారు.'విశాఖ ఉక్కు ఆంధ్రుడి హక్కు' అని నినదిద్దామని ఆంధ్రులకు పిలుపునిచ్చారు నారా రోహిత్. త్యాగాల కొలిమి నుంచి ఉద్భవించిన విశాఖ ఉక్కు పరిశ్రమ స్థాపనకు.. ఆంధ్రులు 22వేల ఎకరాలు రాసిచ్చారని...64 గ్రామాలను ఆనందంగా ఇచ్చేశారని.. 32 మంది తమ ప్రాణాలను తృణప్రాయంగా త్యాగం చేశారని ట్వీట్ చేశారు. ప్రస్తుతం ఉక్కు కర్మాగారం ఉనికే ప్రమాదంలో పడుతోందని.. 'ఆంధ్రుడా మేలుకో' అంటూ పిలుపునిచ్చారు. 60వ దశాబ్ధంలో పోరాడి సాధించుకున్న పరిశ్రమ, 21వ శతాబ్ధంలో ప్రమాదంలో పడటం బాధ కలిగించే విషయమన్నారు. 50ఏళ్లకు పైబడిగా కార్మికులు తమ శ్రమ, శ్వేదంతో అభివృద్ధి చేసిన కర్మాగారాన్ని ప్రైవేటుపరం చేయడమే మనం సాధించిన అభివృద్ధా? అని నారా రోహిత్ ప్రశ్నించారు.రాజమహేంద్రవరం సెంట్రల్ జైలులో తన పెదనాన్న నారా చంద్రబాబు నాయుడు అనారోగ్యంపై నారా రోహిత్ ఆందోళన వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. చంద్రబాబు ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీయలేక భౌతికంగా వైసీపీ ప్రభుత్వం ఇబ్బంది పెడుతుందని ఆరోపించారు. 14ఏళు ముఖ్యమంత్రిగా ప్రజలకు సేవలందించిన చంద్రబాబు పట్ల జగన్ సర్కార్ వ్యవహరిస్తున్న తీరు అమానుషం అన్నారు. తన రాజకీయ జీవితమంతా ప్రజాసేవకే అంకితం చేసిన చంద్రబాబును అరెస్ట్ చేసి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేశారని మండిపడ్డారు. కక్షపూరితంగా అక్రమ కేసులు బనాయించి చంద్రబాబును జైల్లో నిర్బంధించారని ఆరోపించారు. చంద్రబాబు జైలులో డీహైడ్రేషన్‌తో బాధపడుతున్నారని... తక్షణ వైద్యం అందించాలని వైద్యులు చెప్తున్నా ఈ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడాన్ని చూస్తే వారి రాక్షస పోకడలు స్పష్టంగా ప్రజలకు అర్థమవుతున్నాయి అని మండిపడ్డారు.చంద్రబాబు ప్రజల సంపద... ఆయన్ను ప్రజలే రక్షించుకుంటారని చెప్పుకొచ్చారు. మహోన్నత స్థాయి కలిగిన వ్యక్తిని ఇబ్బందులకు గురి చేస్తే సమాజం క్షమించదన్న విషయం గుర్తుంచుకోవాలి అని సూచించారు. ఇప్పటికైనా కక్షలు, కార్పణ్యాలు వీడి మనుషుల్లా వ్యవహరించి చంద్రబాబుకు అవసరమైన వైద్యం అందించాలని ఓ ప్రకటనలో హీరో నారా రోహిత్ డిమాండ్ చేశారు.

## జలజగడం...

విజయవాడ, నవంబర్ 23, కృష్ణా నదిపై ఉన్న జల విద్యుత్తు కేంద్రాల విషయంలో తెలంగాణ ప్రభుత్వమిచ్చిన జీఓ 34ను కొట్టేయాలని ఏపీ దాఖలు చేసిన పిటిషన్ పై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. ఆ విద్యుత్ కేంద్రాలను కేఆర్ఎంబీకి అప్పగించాలని ఏపీ కోరుతోంది. కృష్ణా జలాల వినియోగానికి సంబంధించిన ఇతర పిటిషన్లతో కలిపి వినాలని తెలంగాణ ప్రభుత్వ న్యాయవాది.. న్యాయమూర్తికి విన్నవించారు. కేసుల వివరాలు సమర్పిస్తే పరిశీలించి నిర్ణయం తీసుకుంటామని ధర్మాసనం చెప్పింది. ఆంధ్రప్రదేశ్ మధ్యంతర ఉత్తర్వులు కోరుతున్నందున ఈ కేసు విచారణ తేదీని తొలుత నిర్ణయిస్తామని చెబుతూ తదుపరి విచారణను వచ్చేనెల 12కు వాయిదా వేశారు. ఆలోపు ఇరుపక్షాలవారు అదనపు డాక్యుమెంట్లు సమర్పించడానికి అంగీకరించారు. తెలంగాణలో విద్యుత్ కేంద్రాల్లో 100 శాతం ఉత్పత్తి చేయాలని తెలంగాణ ప్రభుత్వం జీవో నెంబర్ 34 విడుదల చేసింది. మొదట ఈ జీవోపై రైతులు తెలంగాణ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. తర్వాత ఏపీ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించంది. ఏపీ పునర్విభజన చట్టానికి వ్యతిరేకంగా జీవో నెంబర్ 34 తెలంగాణ ప్రభుత్వం తీసుకు వచ్చిందని ఆరోపిస్తోంది. ప్రభుత్వం చెబుతోంది. అలా చేయడం ద్వారా నీరు వృథాగా సముద్రం పాలవుతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అందుకే మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలని ఏపీ ప్రభుత్వం కోరుతోంది. తాగు, సాగు నీటి జలాలు దక్కకుండా ప్రజల హక్కును హరిస్తోందని.. కృష్ణా జలాల పంపిణీ అవార్డును తెలంగాణ ఉల్లంఘిస్తోంది.

# 29 నుంచి జనంలోకి బాబు



హైదరాబాద్, నవంబర్ 23, తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబుకు హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. బెయిల్ సమయంలో కీలక వ్యాఖ్యలు చేసింది. కేసులో కనీస ప్రాథమిక ఆధారాలను కూడా సీఐడీ చూపించలేకపోయిందని స్పష్టం చేసింది. ఆరోగ్య కారణాలతో ఇచ్చిన మధ్యంతర బెయిల్ సందర్భంగా పెట్టిన షరతులను 29వ వరకూ కొనసాగిస్తూ తర్వాత వాటినీ తొలగించారు. వీటిపై సీఐడీ సుప్రీంకోర్టులో ఎస్ఎల్పీ వేసింది. విచారణకు వచ్చినా బెయిల్ రద్దు చేయడం అనేది ఉండకకపోవచ్చని న్యాయనిపుణులు అంచనా వేస్తున్నారు. ఈ కేసులో ప్రాథమిక సాక్ష్యాధారాలు కూడా లేవని హైకోర్టు తేల్చడమే కాకుండా అప్పటికే చంద్రబాబును 53 రోజుల పాటు జైల్లో ఉంచారు. ఈ కారణంగా బెయిల్ రద్దు చేయకపోవచ్చని చెబతున్నారు. మరి చంద్రబాబునాయుడుకు ప్రజల్లోకి వెళ్లేందుకు అన్ని అడ్డంకులు తొలగినట్లేనా ?. స్కిల్ కేసులో బెయిల్ వచ్చినంత మాత్రాన చంద్రబాబుకు పూర్తి స్థాయిలో రిలీఫ్ దొరికినట్లు కాదు. ఎందుకంటే ఆయనపై ఉన్నది ఆ ఒక్క కేసు కాదు. మొత్తం ఆరు కేసులు ఉన్నాయి. అందులో ఒక్క కేసులోనే బెయిల్ వచ్చింది. మిగిలిన అన్ని కేసుల్లో ముందస్తు బెయిల్ పిటిషన్లపై ఏమీ తేలడం లేదు. వరుసగా సీఐడీ విచారణ సందర్భంగా వాయిదాలు కోరుతూనే ఉంది. వాయిదాలు పడుతూనే ఉంది. ఒక్ వేళ అన్నింటిలోనూ రిలీఫ్ వచ్చినా.. మరి కొన్ని కేసులు పెట్టడానికి సీఐడీ రెడీగా ఉందని మీడియాలో ప్రచారం జరుగుతోంది. వైఎస్ఆర్‌సీపీ నేతలు కూడా అదే చెబుతున్నారు. అందుకే చంద్రబాబుకు రిలీఫ్ దక్కాలంటే.. సుప్రీంకోర్టులో ఆయన దాఖలు చేసిన 17ఏ సెక్షన్ వర్తింపుపై అనుకూల తీర్పురావాలి. ఆ తీర్పు అనుకూలంగా వస్తే చంద్రబాబు అతి పెద్ద రిలీఫ్ పొందుతారు. ఆయనపై నమోదు చేసిన కేసులన్నీ చెల్లకుండా పోతాయి. మళ్లీ కొత్తగా ఏదైనా కేసు నమోదు చేయాలంటే గవర్నర్ అనుమతి తీసుకోవాలి. అలా తీసుకోలాంటే.. సీఐడీ కేసు పెట్టేసినట్లుగా ఏదో ఒకటి చెప్పి కేసు పెట్టేయడం కాదు.. చంద్రబాబుకు ప్రమేయం ఉన్నట్లుగా ప్రాథమిక ఆధారాలు చూపించాలి. అది అసాధ్యం కాబట్టి 17ఏ సెక్షన్ వర్తింపుపై అనుకూల తీర్పురావడమే చంద్రబాబుకు కీలకమని చెబుతున్నారు.స్కిల్ కేసులోనే అరెస్టు చేసినప్పుడే హైకోర్టులో క్వాష్ పిటిషన్ చంద్రబాబు దాఖలు చేశారు. అయితే 17ఏ చంద్రబాబుకు వర్తించదని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ శ్రీనివాసరెడ్డి తీర్పు చెప్పారు. ఈ తీర్పును సుప్రీంకోర్టులో చంద్రబాబు సవాల్ చేశారు. హోరాహోరీ వాదనలు సాగాయి. ఏసీబీ చట్టంలోనే సెక్షన్ 17ఏ తెచ్చింది కుట్రపూరితంగా పెట్టే రాజకీయ వేధింపుల కేసుల నుంచి అంతకు ముందు పదవుల్లో ఉన్న వారికి రక్షణ కోసమేనని ప్రస్తుతం ఏపీలో జరుగుతున్న రాజకీయాలు క్లియర్ కేస్‌గా రీజియమ్ రివెంజ్ అని చంద్రబాబు తరపు న్యాయవాదులు వాదించారు. కేసు వాదనల సమయంలో న్యాయమూర్తుల వ్యాఖ్యానాలు, గత తీర్పులను బట్టి చూస్తే చంద్రబాబుకు గట్టి రిలీఫ్ ఖాయమని టీడీపీ నేతలు నమ్ముతున్నారు. కానీ వాదనలు పూర్తయ్యాయి. తీర్పు రిజర్వ్ అయింది. తీర్పు ఎప్పటికప్పుడు వాయిదా పడుతుంది. దీపావళి సెలవుల తర్వాత ప్రకటిస్తామని బెంచ్ ప్రకటించింది. ఫైబర్ నెట్ కేసులో చంద్రబాబు ముందస్తు బెయిల్ పిటిషన్ పై విచారణ 30వ తేదీన జరగాల్సి ఉంది. ఈ లోపే తీర్పు వస్తుందని ఆశిస్తున్నారు. చంద్రబాబును ఎట్టి పరిస్థితుల్లోనూ జైల్లో ఉంచాలని వైఎస్ఆర్‌సీపీ వ్యూహకర్తలు గట్టి పట్టుదలగా ఉన్నారని వరుసగా నమోదు చేస్తున్న కేసుల్ని బట్టి అర్థం చేసుకోవచ్చని చెబుతున్నారు. బెయిల్ వస్తే ఏ మాత్రం ఆలోచించకుండా సుప్రీంకోర్టుకు వెళ్లిన వైనమే వారి ఆలోచన ధోరణిని తెలియచేస్తుందని అంటున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో సుప్రీంకోర్టులో చంద్రబాబుకు 17ఏ విషయంలో నిరాశ ఎదురయితే.. ఏ మాత్రం అవకాశం దొరికినా ఆయనను మరోసారి అరెస్టు చేసే అవకాశం ఉంది. అన్ని కేసుల్లో ఒకే సారి కాకుండా.. ఒక కేసు తర్వాత మరో కేసును తెర ముందుకు తెచ్చి బెయిల్ వచ్చే సమయంలో మరోసారి అరెస్టు చూపించే వ్యూహాలను అమలు చేయవచ్చున్న ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఇప్పటి వరకూ జరిగిన పరిణామాలు చూస్తే దీన్నికొట్టి పారేయలేమని టీడీపీ వర్గాలు కూడా అంచనా వేస్తున్నాయి. న్యాయపరమైన వివాదాలన్నీ తేలిపోతే చంద్రబాబు పూర్తి స్థాయిలో ప్రజల్లోకి వెళ్లడానికి అటంకాలు ఏమీ ఉండవు. చంద్రబాబు తన రాజకీయ జీవితంలో రెండు, మూడు నెలల పాటు ప్రజల్లోకి వెళ్లకుండా ఉన్న సందర్భాలు దాదాపుగా లేవు. అరెస్టు అయిన సమయంలోనూ ఆయన రాజకీయ యాత్రలో ఉన్నారు. భవిష్యత్ కు భరోసా పేరుతో ఆయన పూర్తి స్థాయిలో యాత్రలు చేయడానికి ఏర్పాట్లు చేసుకున్నారు. మూడు నెలల సమయం వృధా అయినందున.. మరో నాలుగు నెలల్లో ఎన్నికలు ఉన్నందున ఇక చంద్రబాబు.. పర్యటనల్లోనే ఎక్కువ సమయం గడిపే అవకాశం ఉంది. జనసేన ను సమన్వయం చేసుకునేందుకు పూర్తి స్థాయిలో రాజకీయం చేసే అవకాశం ఉంది. చంద్రబాబు పూర్తి స్థాయి రాజకీయంపై..సుప్రీంకోర్టులో రావాల్సిన 17ఏపై తీర్పే ఆధారం కానంది. ఆ తీర్పు కోసమే అందరూ ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

# జనసేనతో కలిసి వ్యూహరచన

విజయవాడ, నవంబర్ 23, తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు తిరిగి పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనేందుకు షెడ్యూల్ రూపొందిస్తున్నారు. సెప్టెంబర్ తొమ్మిదో తేదీన భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా నంద్యాల పర్యటనలో ఉండగా చంద్రబాబును స్కిల్ కేసులో సీఐడీ పోలీసులు అరెస్ట్ చేసారు. ఆ తర్వాత చంద్రబాబు జైలుకి వెళ్లడంతో టీడీపీ కార్యక్రమాలు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. ఇటీవల చంద్రబాబుకు ఆరోగ్య కారణాలతో హైకోర్టు ఈనెల 28 వరకూ మధ్యంతర బెయిల్ ఇచ్చింది. ఆ తర్వాత ఈనెల 20వ తేదీన చంద్రబాబుకు రెగ్యులర్ బెయిల్ మంజూరు చేసింది. మధ్యంతర బెయిల్‌తో జైలు నుంచి బయటకు వచ్చిన చంద్రబాబు హైదరాబాద్‌లో వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఆ తర్వాత ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రిలో కాటరాక్ట్ సర్జరీ కూడా చేయించుకున్నారు. అయితే, కోర్టు విధించిన షరతులకు లోబడి ఆయన రాజకీయంగా కూడా కొన్ని అంతర్గత సమావేశాలు నిర్వహించుకున్నారు. మిత్రపక్షం జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తో కూడా చంద్రబాబు సమావేశమై భవిష్యత్ వ్యూహాలపై ఓ నిర్ణయానికి వచ్చారు. ఇదంతా ఒక ఎత్తయితే తాజాగా హైకోర్టు ఇచ్చిన రెగ్యులర్ బెయిల్ తో చంద్రబాబుకు భారీ ఊరట లభించింది. నవంబర్ 29 వ తేదీ నుంచి చంద్రబాబు ర్యాలీలు, రాజకీయ పరమైన సమావేశాల్లో పాల్గొనవచ్చని హైకోర్టు సూచించింది. కోర్టు ఉత్తర్వులతో చంద్రబాబు రాక కోసం తెలుగుదేశం



పార్టీ శ్రేణులు ఎంతో ఉత్కంఠగా ఎదురుచూస్తున్నాయి.చంద్రబాబు పార్టీ కార్యక్రమాల్లో ఎప్పుడు పాల్గొంటారు. మంగళగిరిలోని కేంద్ర కార్యాలయానికి ఎప్పుడు వస్తారు..? ప్రజల్లోకి ఎప్పటి నుంచి వస్తారనే విషయాలపై పార్టీ కేడర్ లో జోరుగా చర్చ జరుగుతోంది. అయితే టీడీపీ ముఖ్య నేతల సమాచారం ప్రకారం ఈనెల 29 నుంచి చంద్రబాబు పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటారని తెలిసింది. త్వరలోనే మళ్లీ ప్రజల్లోకి వెళ్తారని కూడా పార్టీ వర్గాలు చెబుతున్నాయి.హైకోర్టు ఆదేశాలతో చంద్రబాబు రాజకీయపరమైన కార్యక్రమాల్లో పాల్గొనడానికి రూట్ క్లియర్ అయింది. ర్యాలీలు, బహిరంగ సభల్లో కూడా చంద్రబాబు పాల్గొనే చాన్స్ ఉంది. దీంతో చంద్రబాబు రీ ఎంట్రీ కోసం తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఎదురుచూస్తున్నారు. చంద్రబాబు జైల్లో ఉన్న సమయంలోనే జనసేన పార్టీతో పొత్తు కుదిరింది. పొత్తుల ప్రకటన తర్వాత రెండు పార్టీలను లోకేష్, అచ్చెన్నాయుడు, పవన్ కళ్యాణ్ వంటి వారు ముందుకు నడిపిస్తున్నారు. రెండు పార్టీలు కలిసి ఉమ్మడిగా ఆందోళనలు కూడా నిర్వహిస్తున్నాయి.. ఇక చంద్రబాబు కూడా ప్రజాక్షేత్రంలోకి వెళ్లేందుకు షెడ్యూల్ ప్లాన్ చేస్తున్నట్లు తెలిసింది. ఈనెల 29 న చంద్రబాబు ప్రజల ముందుకు వస్తారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. చంద్రబాబు ఆరోగ్య కారణాలను దృష్టిలో ఉంచుకుని పార్టీ కార్యక్రమాలు రూపకల్పన చేయాలనే ఆలోచనతో పార్టీ వర్గాలున్నాయి. గతంలో నిలిచిపోయిన బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమాన్ని మళ్లీ ప్రారంభించే ఆలోచనలో ఉన్నారు. అయితే జనసేన కూడా టీడీపీతో కలవడంతో ఈ కార్యక్రమం పేరు మార్పు చేసి ప్రజల్లోకి వెళ్తారని టీడీపీ వర్గాలు చెబుతున్నాయి. బాబు అరెస్ట్ అయిన నంద్యాల నుంచే ఈ కార్యక్రమం తిరిగి ప్రారంభించే ఆలోచనలో కూడా ఉన్నారని సమాచారం.చంద్రబాబు అరెస్ట్ తర్వాత టీడీపీ కార్యక్రమాలు పెద్దగా జరగలేదు. అరెస్ట్ కు వ్యతిరేకంగా కార్యక్రమాలు నిర్వహించారే తప్ప భారీ బహిరంగ సభలు నిర్వహించలేదు.. ఈ నేపథ్యంలో పార్టీ కార్యక్రమాల వేగం పెంచేలా ముందుకు వెళ్లాలని.. అధినేత యోచిస్తున్నట్లు సమాచారం.. మరోవైపు చంద్రబాబు అరెస్ట్ తర్వాత నారా లోకేష్ యువగళం పాదయాత్ర కూడా అర్ధాంతరంగా నిలిచిపోయింది.. ఈ క్రమంలో చంద్రబాబుతో పాటు నారా లోకేష్ కూడా తిరిగి జనంలోకి రానున్నట్లు తెలుస్తోంది.ఈనెల 24 నుంచి లోకేష్ యువగళం పాదయాత్ర తిరిగి ప్రారంభించాలని అనుకున్నారు.

# నవ దంపతుల ఆత్మహత్య

సత్యసాయి ,శ్రీ సత్య సాయి జిల్లా రామగిరి మండలం గంగంపల్లిలో నవ దంపతులు ఆత్మహత్య చేసుకున్నారు. ప్రేమించి పెళ్లి చేసుకున్న రెండు నెలల్లోనే తోటలో ఉరి వేసుకొని నవ దంపతులు ఆత్మహత్య చేసుకున్నారు. గంగంపల్లి గ్రామానికి చెందిన దాదా (30)అనే యువకుడు జోత్స్న (26) అని యువతి గత కొంతకాలంగా ప్రేమించుకున్నారు. పెద్దలు ఒప్పుకోక పోవడంతో రెండు నెలల క్రితం ఇంట్లో నుంచి పారిపోయి ప్రేమ వివాహం చేసుకున్నారు. గ్రామ పెద్దల సమక్షంలో ఇరువు కుటుంబ సభ్యులు ఒప్పించి దాదా ఇంట్లోనే కాపురం ఉంటున్నారు. ఇంతలోనే ఏం జరిగిందో తెలియదు ఇద్దరూ కలిసి తోటకు వెళ్ళొస్తామని అక్కడికి వెళ్లి ఒక చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నారు. వెళ్లిన వారు ఎంతసేపటికి ఇంటికి రాకపోయేసరికి కుటుంబ సభ్యులు వెళ్లి చూడగా అంతలోనే ఇద్దరు చెట్టుకు వేలాడుతుండడం చూసి గ్రామస్తులకు తెలిపారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాలను మార్చురీ నిమిత్తం ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రి తరలించికేసు నమోదు చేసుకొని పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# ఇంజనీరింగ్ సర్టిఫికెట్స్ ఫర్ సేల్

గుంటూరు, నవంబర్ 23, హాట్ కేకుల్లా అమ్ముడు పోతున్న ఇంజనీరిగ్ సర్టిఫికేట్లు.. ఎక్కడా అని అనుకుంటున్నారా..? ఎక్కడో కాదు పల్నాడు జిల్లా నర్సరావుపేటలోనే. ఎంత పకడ్బందిగా తయారు చేస్తున్నారంటే.. అమెరికా కాన్సులేట్ అధికారులు మాత్రమే గుర్తించగిగే స్థాయిలో ఈ నకిలీ సర్టిఫికేట్లను తయారు చేస్తున్నారు. మొత్తం మీద నకిలీ సర్టిఫికేట్లు తయారు చేస్తున్న వ్యక్తిని కేంద్రం క్రైం విభాగం పోలీసులు అరెస్ట్ చేశారు. ఏపీకి చెందిన హేమనాద్ అమెరికా వెళ్లేందుకు సిద్దమయ్యాడు. ఇందులో అమెరికా కాన్సులేట్ కార్యాలయానికి వచ్చాడు. వచ్చిన వెంటనే హేమనాథ్‌ను అధికారులు అదుపులోకి తీసుకున్నారు. కాన్సులేట్ అధికారుల విచారణలో అసలు నిజం చెప్పేశాడు.బీటెక్ పూర్తి చేసినట్లు హేమనాథ్ కాన్సులేట్ అధికారులకు సమర్పించిన సర్టికేట్లు నకిలీవిగా గుర్తించారు. దీంతో అతన్ని అదుపులోకి తీసుకొని విచారించగా నర్సరావుపేటకు చెందిన హరిబాబు అనే వ్యక్తి తనకు ఇంజనీరింగ్ సర్టిఫికేట్లు తయారు చేసి ఇచ్చినట్లు చెప్పాడు. దీంతో కేంద్ర క్రైం విభాగం అధికారులకు చెన్నై కమిషనర్ కార్యాలయం నుంచి ఫిర్యాదు అందింది. నకిలీ సర్టిఫికేట్లకకు నర్సరావుపేట కేరాఫ్ అడ్రస్‌గా మారిందని భావించిన కేంద్ర క్రైం విభాగం అధికారులు రెండు రోజుల క్రితం నర్సరావుపేట వచ్చారు. నర్సరావుపేటకు చెందిన హరిబాబు ఎకో ఓవర్సీస్ కన్సల్టెన్సీ నిర్వహిస్తున్నాడు. డిగ్రీ పూర్తి చేసిన హరిబాబు విదేశాలకు వెళ్లాలనుకునే వారి కోసం నకిలీ సర్టిఫికేట్లు తయారు చేసి ఇస్తుంటాడు. ఇందుకోసం లక్షల్లో వారి వద్ద నుంచి డబ్బులు వసూలు చేస్తుంటాడు. నర్సరావుపేట వచ్చిన కేంద్ర క్రైం విభాగం డిప్యూటీ కమిషనర్ సెంథిల్ కుమార్ స్థానిక పోలీసులకు సమాచారం ఇచ్చి ఎకో ఓవర్సీస్ కన్సల్టెన్సీపై దాడి చేసి హరిబాబును అదుపులోకి తీసుకున్నారు.

# శ్రీకాకుళం రోడ్డు ప్రమాదం

## గుర్తుతెలియని వాహనం ఢీకొని ద్విచక్ర వాహనదారుడు మృతి

శ్రీకాకుళం పలాస మండలం కోసంగిపురం జంక్షన్ సమీపంలో జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. మందస మండలం దేవపురం గ్రామానికి చెందిన ఎన్ రమేష్ ద్విచక్ర వాహనంపై వెళుండగా వెనుక నుంచి గుర్తుతెలియని వాహనం ఢీకొంది. ఈ ప్రమాదంలో తీవ్ర గాయాల పాలైన రమేష్(రాజు) అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పోలీసులు, నేషనల్ హైవే సిబ్బంది ఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కాగా మృతుడు కాశీబుగ్గ పట్టణంలోని ప్రైవేట్ ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్నాడు

## కానిస్టేబుల్ కుటుంబానికి 2000 బ్యాచ్ పోలీసుల చేయూత

– తోటి బ్యాచ్ (2000 బ్యాచ్) పోలీసులు స్పందించి ఆదుకోవడం అభినందనీయం. – జిల్లా ఎస్పీ జి. కృష్ణకాంత్



విభారె న్యూస్ నవంబర్ 23 కర్నూలు (జిల్లా ప్రతినిధి).3 లక్షల 45 వేల నగదు బాధిత కుటుంబానికి అందజేత.2000 బ్యాచ్ కు చెందిన కానిస్టేబుల్ ఎమ్. తిరుమలేశ్వర రెడ్డి (పిసి 2258 ) కర్నూలు ట్రాఫిక్ పోలీసుస్టేషన్ లో పని చేస్తూ 2023 నవంబర్ 9 న అనారోగ్యముతో మృతి చెందారు. ఈయనకు ఒక కుమార్తె ఉన్నారు.ఈ సంధర్బంగా తమ తోటి కానిస్టేబుల్ కుటుంబానికి ఆర్ధిక సహాయంఅందించి అండగా నిలిచి ఆదుకునేందుకు 2000 బ్యాచ్ చెందినకర్నూలు,చిత్తూరు ఉమ్మడి జిల్లాల పోలీసులు తమ వంతు సహాయంగా సేకరించిన మొత్తం రూ. 3 లక్షల 45 వేల నగదును గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ జి.కృష్ణకాంత్ ఐపియస్ చేతుల మీదుగా కానిస్టేబుల్ కుమార్తె ఎమ్. దీపిక,కానిస్టేబుల్ తల్లి ఎమ్. కోంటమ్మ లకు అందజేశారు.ఈ కార్యక్రమంలో 2000 బ్యాచ్ కు చెందిన కర్నూలు,చిత్తూరు ఉమ్మడి జిల్లాల పోలీసులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో పౌర్ణమి సందర్భంగా సత్యనారాయణ స్వామి వ్రతం.



విభారె న్యూస్ నవంబర్ 23 కర్నూలు (జిల్లా ప్రతినిధి).కర్నూలు నగర హిందూ బంధువులకు,ఆధ్యాత్మిక భక్తులకు హరిహర క్షేత్రం భక్తులకు తెలియజేయడం ఏమనగా పౌర్ణమి సందర్భంగా,పవిత్ర తుంగ భద్రా నది తీరాన వెలసిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి, భవాని సమేత శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయం,సంకల్ బాగ్ , హరిహరక్షేత్రం,ఎన్.ఆర్.పేట. కర్నూలు నందు కార్తీక పౌర్ణమి సందర్భంగా తేదీ 26/11/2023 ఆదివారంసాయంకాలం7.00గం.లకు జ్వాలతోరణం, తేదీ 27/11/2023 సోమవారం ఉదయం 9.00గంటలకు సామూహికశ్రీ సత్యనారాయణ స్వామి వ్రతములు, సంకల్పములు జరుగును.కావున భక్తులందరూ కోవిడ్ నిబంధనలు పాటిస్తూ స్వామివారి పూజా కార్యక్రమం లో పాల్గొని తీర్ధ ప్రసాదాలు స్వీకరించిస్వామివారియొక్క కృపకుపాత్రులు కాగలరని కోరుచు న్నాము.సంప్రదించవలసిననంబర్లు:9059000992, 9491526678, 9493300722, 9247208609, 8074290549.,9640130611.

## శ్రీ నరసింహ ఈరన్న స్వామి దేవస్థాన రాజగోపురం నిర్మాణానికి భక్తుల విరాళం.



విభారె న్యూస్ నవంబర్ 23 కౌతాళం.శ్రీ నరసింహ ఈరన్న స్వామి దేవస్థాన రాజగోపుర నిర్మాణం కొరకు కర్నూలు వాస్తవ్యులు కే.నాగ ప్రదీప్ కిరణ్మయి ఆచారి వారు రు.1,00, 116/- విరాళంగా చెల్లించియున్నారు. దాతలకు దేవస్థాన ఆలయ అధికారులు శ్రీ స్వామి దర్శనం,స్వామివారి శేష వస్త్రాము,లడ్డూ ప్రసాదాలు,ఆశీర్వాదాలు కల్పించి,బాండు పేపర్, పూలమాలతో సత్కరించారు.ఈ కార్యక్రమం లో దేవస్థాన సూపర్డెంట్ జేకే మల్లికార్జున, దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు

## రాగి జావాను ఆకస్మికంగా పరిశీలించిన కర్నూలు జిల్లా సిఆర్పిఎఫ్ కన్వీనర్ డాక్టర్ లింగన్న.



విభారె న్యూస్ నవంబర్ 23 కర్నూలు.మండల పరిధిలోని ఉన్న మండల పరిషత్తు ప్రాథమిక పాఠశాల గువ్వలదొడ్డి గ్రామంలో ప్రధానోపాధ్యాయులు బాలరాజు వారి ఆధ్వర్యంలో జగనన్న గోరుముద్ద కార్యక్రమంలో భాగంగా కర్నూలు జిల్లా సిఆర్పిఎఫ్ కన్వీనర్ లింగన్న అక్కడికి వెళ్లి రాగి జావాను పరిశీలించారు ఈ కార్యక్రమంలో కన్వీనర్ విద్యార్థులతో మాట్లాడుతూ రాగి జావా ఆంధ్ర ప్రదేశ్లో మన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి మధ్యాహ్న భోజనం కింద వారానికి మూడుసార్లు ఇస్తారనీ బాగుంటుందా అని విద్యార్థులని అడిగి తెలుసుకుని కన్వీనర్ రాగి జావ రుచి చూశారు ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం ఉపాధ్యాయులు షాషావలి బి కే శ్రీనివాసులు రాగి జావా రుచి చూసి మాట్లాడుతూ పిల్లలకు ఐరన్ కాల్షియం లోపాలు లేకుండా నివారించడానికి రాగి దేవా ప్రభుత్వనీ పిల్లలకు అందిస్తుందని గుర్తు చేశారు ఈ సందర్భంగా కన్వీనర్ మాట్లాడుతూ మధ్యాహ్నం భోజనం బాగా పెడుతున్నారా అని వంట ఏజెన్సీని అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా కన్వీనర్ మాట్లాడుతూ మీకు ఏమైనా ఇబ్బంది ఉంటే మా దృష్టికి తీసుకురావాలని మీ సమస్య పరిష్కారం కోసం నేను జిల్లా ఉన్నత అధికారులు దృష్టికి తీసుకు వెళ్తానని కన్వీనర్ అన్నారు ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు...

## మహిళా సాధికారతలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం...- జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు కే. బాబురావు..

విభారె న్యూస్ నవంబర్ 23 కర్నూలు. మహిళా సాధికారతలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కే బాబురావు తెలియజేశారు.గురువారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన జిల్లా సేవాదళ్ మహిళా విభాగం అధ్యక్షురాలు ఏ వెంకట సుజాత అధ్యక్షతన సేవాదళ్ మహిళా సాధికార సభ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కే బాబురావు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ స్త్రీ లేనిదే జన్మ లేదని అలాంటి స్త్రీల పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వివక్ష చూపుతున్నాయని ఎందుకు ఉదాహరణ మణిపూర్ సంఘటన అని ప్రపంచ స్థాయిలో మహిళా సమాజానికి వన్నెతెచ్చిన ఘనత మాజీ ప్రధానమంత్రి ఉక్కు మహిళ శ్రీమతి ఇందిరా గాంధీ కే దక్కుతుందని ఆమెవల్ల ప్రపంచ స్థాయిలో మహిళలకు ప్రాధాన్యత, గౌరవం పెరిగిందని దేశ అభివృద్ధిలో ముందు నడిచేది మహిళలేనని మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు తప్పక కల్పించి అమలు చేసే బాధ్యత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందని కాంగ్రెస్ పార్టీ సముద్రం లాంటిదని ఎన్ని ఒడిదుడుకులు వచ్చినా తట్టుకొని నిలబడే శక్తి కాంగ్రెస్ పార్టీకి మాత్రమే ఉందని రాబోవు ఎన్నికలలో కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే మహిళలకు 33% రిజర్వేషన్లు, 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్, రాయితీ రుణాలు, రైతులకు రుణమాఫీ, మొదలు ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసి తీరుతామని కాంగ్రెస్ పాలిత ప్రాంతాలలో ఇప్పటికే అమలులో ఉన్నాయని ప్రతి ఒక్కరూ వచ్చే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని గెలిపించి రాహుల్ గాంధీ గారిని ప్రధాని చేయడమే లక్ష్యంగా పనిచేయాలని బాబురావు పిలుపునిచ్చారు. అనంతరం నాయకులు వారి సలహాలు సూచనలు తెలియజేశారు. అనంతరం కే బాబు రావు ని మహిళ సేవాదళ్ ఆధ్వర్యంలో



సన్మానించారు. అనంతరం వెంకట సుజాత ఆధ్వర్యంలో 60 మంది మహిళలు కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి దామోదరం రాధాకృష్ణ ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు బి బతుకన్న ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఎన్సిహెచ్ బజారన్న మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు ఎస్ ప్రమీల డిసిసి కార్యదర్శి లాజరస్, సిటీ ఎస్సీ సెల్ అధ్యక్షులు డబ్ల్యు సత్యరాజు కాంగ్రెస్ నాయకులు ఎన్ చంద్రశేఖర్ ఎస్ మాలిక్ అబ్దుల్ హై నాగశేషు రాజేంద్రప్రసాద్ జోసఫ్ నోయల్ దేవకుమార్ బి సుబ్రహ్మణ్యం మహిళా కాంగ్రెస్ నాయకులు ఎస్ సారమ్మ ఎన్ లక్ష్మీదేవి కె.వి లక్ష్మి మద్దమ్మ ఆశాలత చిన్నపుల్లమ్మ నాగేశ్వరి శిరీష సునీత సుమిత్ర మొదలగు వంద మంది మహిళలు పాల్గొన్నారు.

## ఆకతాయిలపై చర్యలు తీసుకోవాలి... ఎన్ ఎస్ యు ఐ



విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి :-నవంబర్ 23 డోన్ ల్లోఉన్నటువంటి సాయిశ్రీ మహిళా కళాశాల, వైష్ణవి కళాశాల ,వెంకటేశ్వర కళాశాల, సిద్దార్థ మహిళా కళాశాల మరియు మోడల్ పాఠశాల– కళాశాల, ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల కు వెళుతున్నటువంటి విద్యార్థినిల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తు , భయభ్రాంతులకు గురి చేస్తున్న అల్లరి మొక్కలపై చర్యలు తీసుకోవాలని డోన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ కి ఎన్ ఎస్ యు ఐ జిల్లా నాయకులు తెలుగు విజయ్ కుమార్, నియోజకవర్గం సునీల్ కుమార్ లు వినతి పత్రం అందజేశారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డోన్ పట్టణానికి ఉన్నత విద్య చదువుకోవడానికి వచ్చే గ్రామీణ, పట్టణ విద్యార్థినులకు రక్షణ కల్పించాలని లేదంటే చాలామంది విద్యార్థులు చదువుకు దూరమయ్యే అవకాశం ఉందని , తల్లిదండ్రులు వారి పిల్లలను ఉన్నత విద్య చదివించడానికి గ్రామాల నుండి ఒంటరిగా డోన్ కు పిల్లలను పంపించడానికి భయపడుతున్నారని, దీనివల్ల విద్యాభివృద్ధి వెనుకబడి అవకాశం ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.కనుక తక్షణమే కళాశాల దగ్గర మరియు కళాశాలలకు వెళ్లి దారుల్లో పోలీసు వారు పెట్రోలింగ్ నిర్వహిస్తూ విద్యార్థులకు రక్షణ కల్పించాలని, మరియు ఉదయాన్నే పాత బస్టాండ్ లో మోడల్ పాఠశాల – కళాశాలకు వెళ్లే బస్సుల దగ్గర మహిళా పోలీసులను నియమించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ నాయకులు మధు, సురేంద్ర, జగన్ ,చరణ్ తదితరులు పాల్గొన్నారు..

## నేడు డయల్ యువర్ డి పి టి ఓ కార్యక్రమం..

విభారె న్యూస్ నవంబర్ 23 కర్నూలు (జిల్లా ప్రతినిధి).జిల్లా ప్రజలకు సంబంధించిన బస్సు రవాణా సమస్యల పరిష్కారం కొరకు, సలహాలు స్వీకరించుటకు, ఆంధ్రప్రదేశ్ ప్రజా రవాణా విభాగం, కర్నూల్ జిల్లా ప్రాంతీయ అధికారి,తేది: 24.11.2023 న డయల్ యువర్ డి.పి.టి.ఓ. కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.ఈ కార్యక్రమాన్ని మధ్యాహ్నం 12.00 గంటల నుండి 01.00 గంటల మధ్య నిర్వహిస్తారు. కావున, ప్రయాణీకులు ఈ సదవకాశాన్ని ఉపయోగించుకొని, ఏవైనా సమస్యలు/సూచనలు ఉన్న యెడల "డయల్ యువర్ డి.పి.టి.ఓ." ప్రోగ్రాం లో తెలియజేయవలసిందిగా కోరడమైనది.

## ముస్లిం స్వాతంత్ర సమరయోధుల చిత్రపటాల ప్రదర్శనకు విశేష స్పందన

విభారె న్యూస్ నవంబర్ 23 కర్నూలు (జిల్లా ప్రతినిధి).ఎంతోమంది త్యాగాధనుల నిస్వార్ధ సేవా ఫలమే నేడు మనమంతా స్వేచ్ఛగా ఉండగలిగే వాతావరణానికి నాంది అని కర్నూలు శాసనసభ్యులు ఎం.ఏ.హాఫీజ్ ఖాన్ అన్నారు, ఆయన నేడు ఉస్మానియా కళాశాలలో ఏర్పాటుచేసిన ముస్లిం స్వాతంత్ర సమరయోధుల చిత్రపటాల ప్రదర్శనను ప్రారంభించి, విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. భారత స్వాతంత్ర సంగ్రామంలో కుల మతాలకతీతంగా ప్రజలందరూ ఐక్యంగా నడిచారని, చాలామంది ముస్లింలు తమ ప్రాణాలను తృణప్రాయంగా దేశం కోసం త్యాగం చేశారని, కొందరు కుటుంబాలను పోగొట్టుకుంటే ,మరికొందరు తమ ఆస్తిపాస్తులన్నింటిని దేశం కోసం అర్పించేశారని తెలిపారు.ఈ స్వాతంత్ర సమరయోధుల చిత్రపటాలను సేకరించడంలో ప్రముఖ చరిత్రకారులు సయ్యద్ నశీర్ అహ్మద్ కృషి ప్రశంసనీయమైనదని తెలిపారు.సయ్యద్ నశీర్ అహ్మద్ మాట్లాడుతూ తాను కేవలం 310 మంది ముస్లిం స్వాతంత్ర సమరయోధుల చిత్రపటాలు వారి చరిత్రను మాత్రమే సేకరించగలిగానని కొన్ని వేల మంది ముస్లిం స్వాతంత్ర సమరయోధుల చరిత్ర మరుగున పడిపోయిందని,వాటిని వెలికి తీసి నేటి తరానికి అందచేయవలసిన బాధ్యత చరిత్ర అధ్యాపకులపై ఉందని అన్నారు.ఉస్మానియా కళాశాల కార్యదర్శి, కరస్పాండెంట్ శ్రీమతి.అజ్రాజావేద్ మాట్లాడుతూ ఇలాంటి ప్రదర్శనలు విద్యార్థులలో జాతీయ భావన పెంపొందించడానికి తోడ్పడతాయని,గత చరిత్రను తెలుసుకోవడంలో ఆసక్తిని




పెంచుతాయని తెలిపారు.ఉస్మానియా కళాశాల ప్రిన్సిపాల్ , సయ్యద్ సమీవుద్దీన్ ముజమ్మిల్ మాట్లాడుతూ చరిత్ర కేవలం రాజులు సైనికులదే కాదని, దేశభక్తులైన ప్రజల త్యాగాలను విద్యార్థులు తెలుసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు.ప్రదర్శనను ఏర్పాటు చేసిన చరిత్ర శాఖాధ్యక్షులు షేక్ మసూద్ అహ్మద్, చరిత్ర అధ్యాపకులు డాక్టర్.ఎస్ఎం గులాం హుస్సేన్ ఈ చిత్రపటాల ప్రాముఖ్యతను, అందులో ఏర్పాటుచేసిన స్వాతంత్ర సమరయోధుల విశేషాలను తెలియజేశారు. కర్నూలు జిల్లాకు చెందిన సయ్యద్ షా ఖాద్రి బియాబాని,అలీఘర్ ముస్లిం విశ్వవిద్యాలయంలో ఉన్నత విద్యను అభ్యసించి,గాంధీ పిలుపుమేరకు తన 15 ఎకరాల భూమిని ఉచితంగా పేదలకు పంచి, స్వాతంత్రోద్యమంలో పాల్గొని జైలు జీవితాన్ని కూడా గడిపారని తెలిపారు.అలాగే 1823లో కర్నూలు నవాబుగా ఉన్న గులాం రసూల్ ఖాన్ బ్రిటిష్ వాళ్లకు వ్యతిరేకంగా పోరాటం చేశారని, 1939లో గులాం రసూల్ ఖాన్ ఆంగ్లేయుల సైన్యంతో పోరాటం చేస్తూ వారికి దొరకగా, ఆంగ్లేయులు గులాం రసూల్ ఖాన్ తిరుచునాపల్లి కారాగారంలో బంధించి అతడిని అక్కడే కుట్ర చేసి చంపారని తెలిపారు.. ఇలాంటి ఎంతోమంది ముస్లిం స్వాతంత్ర సమరయోధులు దేశం కోసం తమ కుటుంబాలను, తమ ప్రాణాలను, ఆస్తిపాస్తులను తృణప్రాయంగా అర్పించేశారని స్వాతంత్ర సమరయోధులను స్మరించుకున్నారు. ఉస్మానియా జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ ఏ ఎం ఘజనీ, బీఈడీ కళాశాల ప్రిన్సిపాల్ ఏ.కరీముల్లా ఖాన్ మొదలైన వారు పాల్గొన్నారు.ఈ ఫోటో ఎగ్జిబిషన్ ను చూడటానికి ఉస్మానియా కళాశాల అధ్యాపకులు, విద్యార్థులే కాకుండా కర్నూలు నగరంలోని పాఠశాలలు, కళాశాలల ఉపాధ్యాయులు, అధ్యాపకులు,విద్యార్థిని విద్యార్థులు అసంఖ్యాకంగా ఇచ్చేశారు. గాడి చర్ల ఫౌండేషన్ అధ్యక్షులు కురాడి చంద్రశేఖర కల్కూర, సిల్వర్ జూబ్లీ కళాశాల చరిత్ర శాఖ అధ్యక్షులు రెడ్డి ప్రసాద్ రెడ్డి, ప్రముఖ రచయితలు ఇనాయతుల్ల ,అబ్దుల్ అజీజ్ ప్రదర్శనను సందర్శించిన వారిలో ఉన్నారు.

## ఆత్మీయ ట్రస్ట్ సేవలు ఆదర్శనీయం..

**అనంతపురం జిల్లా– ఏఎస్ పి. హనుమంతు**

ధర్మవరంనవంబర్23 (శ్రీ సత్య సాయి జిల్లా) ధర్మవరం పట్టణానికి చెందినఆత్మీయట్రస్ట్ ఉమ్మడి రాయలసీమ వ్యాప్తంగా మానవసేవయే మాధవసేవఅన్న లక్ష్యంగాపలురంగాల్లో సమాజసేవ చేస్తున్న ఆత్మీయ ట్రస్ట్అందరికిఆదర్శనీయమని,అభినందనీయమని అనంత పురంజిల్లా అడిషనల్ సూపెర్డెంట్ ఆఫ్ పోలీస్ అధికారి. హనుమంతు పేర్కొన్నారు.ఈసందర్భంగావారుగురువారం ధర్మవరం పట్టణం లోని ఆత్మీయ ట్రస్ట్ ఆఫీస్ నందు చైర్మన్ శెట్టిపి జయ చంద్రా రెడ్డి ని, వైస్ చైర్మన్ శెట్టిపి సూర్యప్రకాష్ రెడ్డి ని, ట్రస్ట్ సభ్యులను కలసి ట్రస్ట్ చేస్తున్న సేవలను అడిగి తెలుసుకుని తదుపరి వారు ప్రతేకంగా అభినందించారు.అనంతరం హనుమంతు మాట్లాడుతూ ఆత్మీయ ట్రస్ట్ఉమ్మడిరాయలసీమజిల్లాలవ్యాప్తంగాఆత్మహత్య లుచేసుకున్న నిరుపేదరైతు కుటుంబాలకు ,పేద విద్యార్థిని,విద్యార్థులకు,ఉన్నత చదువులకైఆర్థికసహాయ కార్యక్రమాలు, బాస్కెట్ బాల్ క్రీడా అభివృద్ధి తో పాటు, అనేక క్రీడా అంశాలను విశేషంగా ప్రోత్సహిస్తూ, ఉచిత వైద్య శిబిరాలు, ఉచిత రక్త దాన శిబిరాలు, పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలు, ప్రభుత్వ పాఠశాలల్లో ఉచిత నోట్ పుస్తకాలు, విద్య సామాగ్రి పంపిణి తదితర అంశాలను ప్రత్యేకంగా ఒక మంచి ఉద్దేశంతో చేయడం అభినందనీయమని తెలిపారు.

## వివాహ వేడుకలో గౌతమ్ రెడ్డి.....



విభారే న్యూస్డోన్ మా ప్రతినిధి :-నవంబర్ 23 డోన్ మండల పరిధిలోని కొచ్చెరువు గ్రామచెందినరామచంద్రుడుకుమార్తె వివాహ మునకు హాజరైన డోన్ నియోజకవర్గ టిడిపి యువ నాయకులు ధర్మవరం మన్నే గౌతమ్ రెడ్డి మరియు టిడిపి నాయకులు.

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190